http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 19 అక్టోబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad


## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# ఎవరికి వారే..
# యమునా తీరే...



- కమలంలో నేతల కప్పింతలు
- ఒకరు హిందువులపై నోరు పారేసుకుంటే మరొకరు సొంత పార్టీపైనే విమర్శలు గుప్పిస్తుంటారు
- సొంత పార్టీ కార్యలయం ఉండగా.. దాన్ని వదిలేసి ప్రెస్ క్లబ్‌ను నమ్ముకుని రాజకీయం చేస్తుంటారు.
- ఇక ఎప్పుడో మొదలైన పాత, నేతల మధ్య రచ్చకి తెర పడదు
- దాంతో తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ కంటున్న కలలు నెరవేరే పరిస్థితే లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

హైదరాబాద్

తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ప్రజా సమస్యలు పట్టవా? మత విద్వేషాల మీద వున్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై ఉండదా?.. రోజుకొక వివాదంతో రచ్చ చేస్తోన్న నేతల తీరు మారదా? ఒకరు హిందువులపై నోరు పారేసు కుంటే మరొకరు సొంత పార్టీపైనే విమర్శలు గుప్పిస్తుంటారు. సొంత పార్టీ కార్యలయం ఉండగా.. దాన్ని వదిలేసి ప్రెస్ క్లబ్‌ను నమ్ముకుని రాజకీయం చేస్తుంటారు. ఇక ఎప్పుడో మొదలైన పాత, నేతల మధ్య రచ్చకి తెర పడదు. దాంతో తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ కంటున్న కలలు నెరవేరే పరిస్థితే లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. బీజేపీ ఆ పార్టీకి ప్రధాన బలం కులం, మతం సెంటిమెంట్లు.. అందుకే ఆ పార్టీలో ఎంట్రి ఇచ్చిన వారందరూ హిందుత్వ అస్త్రంతోనే రాజకీయం చేయాలని చూస్తుంటారు. అందుకు నిదర్శనంగా నిలుస్తున్నారు తెలంగాణ బీజేపీ నేతలు. పదవులు లేని నేతలే కాదు, బీజేపీ ప్రజాప్రతినిధులు కూడా అదే వాయిస్ వినిపిస్తుంటారు. గతంలో మసీదులు తవ్వితే శవాలు వస్తే మీకు శివ లింగాలు వస్తే మాకు అంటూ సంచలన వాఖ్యలు చేసి వార్తల్లోకి ఎక్కిన కేంద్ర మంత్రి బండి సంజయ్ నుంచి నేటి నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అరవింద్ వరకు విద్వేషాలతో కూడిన ప్రసంగాలతో - మిగతా3లో



## రేవంత్‌పై మంత్రులు కుట్ర పన్నుతున్నారు

- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారు
- హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని
- గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణం

కరీంనగర్

కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పీఠం నుంచి దించాలని కాంగ్రెస్ మంత్రులు చూస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు - మిగతా3లో

## మూసీ నీళ్లతో స్నానం చేసేలా...
## తాగేలా బాగు చేస్తాం

- స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.2 లక్షలు ఇస్తున్నామన్న సీతక్క
- 172 స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.3.44 కోట్ల రుణాలు ఇస్తున్నట్లు వెల్లడి
- ఇందులో రూ.1.4 లక్షలు ఉచితంగా ఇస్తున్నామన్న మంత్రి



హైదరాబాద్

మూసీ నీళ్లతో స్నానం చేసేలా, తాగేలా తాము బాగు చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. మూసీ పరీవాహక స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చెక్కులను సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూసీ నది ప్రక్షాళనపై ప్రతిపక్షాల నుంచి వస్తోన్న విమర్శలపై స్పందించారు. మూసీ పరీవాహక స్వయం సహాయ సంఘాల మహిళలకు తాము చేయూతనిస్తున్నామన్నారు. 172 స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.3.44 కోట్ల రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. మనం - మిగతా3లో



## యూనివర్సిటీలకు వీసీల నియామకం

- ఓయూ వైస్ ఛాన్సలర్‌గా కుమార్
- తొమ్మిది వర్సిటీలకు కొత్త వీసీల నియామకం
- పాలమూరు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్
- కాకతీయ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి
- తెలుగు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ యాదగిరి రావు నియామకం

తెలంగాణలోని తొమ్మిది యూనివర్సిటీలకు కొత్త వైస్ ఛాన్స్‌లర్‌లను నియమిస్తూ తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు.

## మరోసారి రష్యా పర్యటనకు ప్రధాని మోదీ

- నాలుగు నెలల్లో రెండోసారి
- ఈనెల 22 నుంచి 24 వరకూ జరగనున్న 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో పాల్గొననున్న మోదీ
- ఈ ఏడాది జులై 8 -9 తేదీల్లో ఆయన రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే



### తెలంగాణ ప్రభుత్వానికి గౌతమ్ అదానీ
## భారీ విరాళం



- స్కిల్ యూనివర్సిటీ కోసం... రేవంత్ రెడ్డికి రూ.100 కోట్ల విరాళం అందించిన అదానీ
- అదానీ ఫౌండేషన్ తరపున ఈ మొత్తాన్ని అందించిన అదానీ గ్రూప్ అధినేత
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు
- రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

హైదరాబాద్

తెలంగాణలో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భారీ విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో అదానీ ఫౌండేషన్ తరఫున శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని కలిసి 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి రూ.100 కోట్ల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ తదితరులు సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం కార్యాలయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రకటించింది. యువతలో నైపుణ్యం పెంచేలా రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ స్కిల్ యూనివర్సిటీలో 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణను ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ప్రతి ఏడాది లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా రానున్న - మిగతా3లో



## శిక్షించినా బాల్య వివాహాలు ఆగడంలేదు

- కమ్యూనిటీలో మార్పు రావాలి: సుప్రీంకోర్టు
- బాల్య వివాహాల కట్టడికి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు
- బాల్య వివాహాల నిరోధక చట్టం అమలుకు వ్యక్తిగత చట్టాలు అడ్డంకి కారాదన్న న్యాయస్థానం
- సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, మనోజ్ మిశ్రా, జేబీ పార్దీవాలాతో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు
- బాల్యంలో పెళ్లి చేస్తే, జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛను హరించినట్లేనన్న కోర్టు

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# సిద్ధప్పకు బిగిస్తున్న ఉచ్చు

**బెంగళూరు :** ఈడి అధికారులు కర్ణాటకలోని మైసూరు డెవలప్మెంట్ అథారిటీ (ముడా) ఆఫీసలు శుక్రవారం తనిఖీలు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఆయన కుటుంబ సభ్యులు ముడా భూముల్లో కేటాయింపుల్లో అవినీతికి పాల్పడ్డారని.. ఈ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగిందని ఆరోపణలు రావడంతో 12 మంది ఈడీ అధికారుల బృందం.. మైసూరు లోని ముడా ఆఫీసుతో పాటు పలు చోట్ల తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ముడా కమిషనర్ రఘునందన్ తో పాటు స్పెషల్ ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసుకు చెందిన పలువురు అధికారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆఫీసుల్లోని పలు కీలక ఫైల్స్‌ని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ అధికారులందరికీ ముడా భూకుంభకోణంలో పాత్ర ఉందని అధికారులు అనుమానిస్తున్నట్లు జాతీయ మీడియా తెలిపింది. ఈడీ అధికారుల వెంట కేంద్ర పారామిలిటరీ బలగాలు కూడా తనిఖీల్లో పాల్గొనడం గమనార్హం. ఈడీ అధికారులు తనిఖీలు చేసిన ఆఫీసులన్నింటికీ ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి సిద్దరామయ్య లేదా ఆయన కుటుంబ సభ్యులతో లింక్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అందరు ముడా అధికారులను ఈడీ అధికారులు.. విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈడీ అధికారుల తనిఖీల సందర్భంగా కేంద్ర పారామిలటరీ ఫోర్స్ వారి వెంబడి భద్రత కోసం రావడం గమనార్హం. మైసూరులోని వివిధ ప్రాంతాల్లో ఈడీ అధికారుల సోదాలు కొనసాగాయి. అయితే ఈ కేసులో




ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గానీ.. ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లలో గానీ, వారికి సంబంధించిన వారి ఇళ్లల్లో సోదాలు జరగలేదని అధికారులు పేర్కొన్నారు. అయితే ఇటీవలె అనారోగ్యం కారణంగా ముడా ఛైర్మన్ కే మరిగౌడ రాజీనామా చేయడం.. ఆ వెంటనే ఈడీ అధికారులు రంగంలోకి దిగడం సంచలనంగా మారింది. సిద్ధరామయ్య భార్య పార్వతి.. వివిధ ప్రాజెక్టుల కోసం మైసూరులోని ఇతర ప్రాంతాల్లో ఉన్న తన 3.16 ఎకరాల భూమిని ఇవ్వడంతో ముడా పరిధిలోని 14 ప్లాట్లను ఆమెకు కేటాయించారు. ఇందులో రూ.45 కోట్ల అవినీతి జరిగిందంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కేసులో సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిదిపై ఆరోపణలు వచ్చాయి. ముడా కుంభకోణంలో సిద్ధరామయ్యతో పాటు మాజీ ఛైర్మన్ కే మరిగౌడ ప్రమేయం కూడా ఉన్నట్లు ఆరోపణలు రావడం తీవ్ర దుమారం రేపుతోంది. అయితే ఈ ముడా స్కామ్ ఆరోపణలు రావడంతో ఆ ప్లాట్లను సిద్ధరామయ్య భార్య తిరిగి ముడాకు అప్పగించింది. ఈ కేసులో తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని సీఎం సిద్ధరామయ్య కర్ణాటక హైకోర్టులో సవాల్ చేయగా. అక్కడ ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ముడా భూ కుంబకోణంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య పాత్ర ఉందని ఆరోపణలు రావడంతో ఆయనను విచారణ చేసేందుకు కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ అనుమతులిచ్చారు. గవర్నర్ అనుమతలను వ్యతిరేకిస్తూ.. ముఖ్యమంత్రి సిద్దరామయ్య హై కోర్టులో సవాల్ చేశారు. కానీ ఆయన కోర్టు ఆయన విచారణకు హాజరుకావాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పుడు ఈడీ అధికారులు సిద్దరామయ్య అండ్ ఫ్యామిలీపై గురి పెట్టారు. ముడా స్కామ్ లో సిద్దరామయ్య తనకు వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను నిర్వీర్యం చేస్తున్నారని ఈడీ ఇప్పటికే కోర్టుకు తెలిపింది. సిఎం భార్య ముడా భూములను తిరిగి ఇచ్చేసినా విచారణ మాత్రం ఆపేది లేదని ఈడీ అధికారులు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీలైన బిజేపీ, జెడిఎస్ ముడా స్కామ్ లో సిబిఐ విచారణకు డిమాండ్ చేస్తున్నాయి. కానీ కర్ణాటక ప్రభుత్వం సిబిఐ విచారణకు రాష్ట్రంలో అనుమతిని నిరాకరించింది.

## చిక్కుల్లో మహారాష్ట్ర సీఎం కుమారుడు..
## మహాకాళీ టెంపుల్ రూల్స్ బ్రేక్



అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడటంతో మహారాష్ట్ర రాజకీయాల్లో వేడి రాజుకుంది. అన్ని పార్టీల నేతలు వ్యూహ రచనల్లో బిజీబిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని గర్భగుడిలోకి ఆయనను అనుమతించడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దాంతో అధికారులు విచారణకు ఆదేశించారు. శ్రీకాంత్ శిండే థానే జిల్లాలోని కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన గురువారం సాయంత్రం ఆ ఆలయానికి వెళ్లారు. భార్యతో కలిసి గర్భగుడిలోకి వెళ్లి పూజలు చేశారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయింది. సుమారు ఏడాది కాలంగా ఆ ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై నిషేధం ఉన్నా షిండేను లోపలికి అనుమతించడం విమర్శలకు దారితీసింది. సామాన్యులు దైవ దర్శనం కోసం గంటల కొద్ది క్యూలో నిలబడి వేచిచూస్తుంటే.. వీఐపీలను మాత్రం నిషేధం ఉన్నా గర్భగుడిలోకి అనుమతిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఈ వ్యవహారం నిబంధనలకు విరుద్ధమని మండిపడింది. ఉజ్జయిని జిల్లా కలెక్టర్, ఆలయ కమిటీ ఛైర్మన్ నీరజ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. తాము ఎవరినీ గర్భగుడిలోకి అనుమతించలేదని చెప్పారు. అలాంటిదేమైనా జరిగి ఉంటే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించానని చెప్పారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## మరోసారి రష్యా పర్యటనకు ప్రధాని మోదీ




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి రష్యా పర్యటనకు వెళ్లనున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్‌లో ఈనెల 22 నుంచి 24 వరకూ జరగనున్న 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 22 నుంచి 23 వరకూ రష్యాలో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. బ్రిక్స్ సభ్యదేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు నిర్వహిస్తారని పేర్కొంది. కాగా, నాలుగు నెలల్లో ప్రధాని మోదీ రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులై 8 -9 తేదీల్లో ఆయన రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోలో తొలిసారి పర్యటించారు. 22వ భారత్ - రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. అదేవిధంగా రష్యాలోని భారత సంతతి ప్రజలతో కూడా ప్రధాని మోదీ సమావేశం అయ్యారు.

## దేరా బాబాకు సుప్రీం షాక్



**న్యూఢిల్లీ:** దేరా సచ్ఛా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు సుప్రీంకోర్టు లో చుక్కెదురైంది. 2015లో గురుగ్రంథ్ సాహిబ్‌ను అపవిత్రం చేశారనే ఆరోపణలపై నమోదైన కేసుపై పంజాబ్- హర్యానా హైకోర్టు ఇచ్చిన స్టేను అత్యున్నత న్యాయస్థానం శుక్రవారంనాడు తొలగించింది. దీంతో ఈ కేసు తిరిగి విచారణకు రానుంది. సుప్రీంకోర్టు 'స్టే' ఎత్తివేడంతో పాటు నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని డేరాబాబాను ఆదేశించింది. బర్గారీలో గురుగ్రంథ సాహెబ్‌ను అపవిత్రం చేశారనే ఆరోపణలను డేరా బాబా ఎదుర్కొంటున్నారు. దీనిపై మూడు కేసులు నమోదు కాగా, విచారణపై హైకోర్టు గత మార్చిలో స్టే ఇచ్చింది. దీనిని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. డేరాబాబాకు ఇప్పటికే హత్యాచారం, హత్య కేసులో 20 ఏళ్ల జైలుశిక్ష పడంది. హర్యానాలోని రోహ్‌తక్ సునారియా జైలులో ఆయన శిక్ష అనుభవిస్తున్నారు.


# శిక్షించినా బాల్య వివాహాలు ఆగడంలేదు



**న్యూఢిల్లీ:** బాల్య వివాహాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. బాల్య వివాహాల నిరోధక చట్టం అమలుకు వ్యక్తిగత చట్టాలు అడ్డంకి కారాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. దేశంలో బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జేబీ పార్ధీవాలాతో కూడిన ధర్మాసనం శుక్రవారం మార్గదర్శకాలను జారీ చేసింది. బాల్య వివాహాల నిర్మూలన చట్టాల అమలు తీరుపై సుప్రీంకోర్టు కీలక తీర్పును ఇచ్చింది. ఆ చట్టాల ద్వారా బాధితులను శిక్షించినా.. ప్రయోజనం జరగడం లేదని, అయితే కమ్యూనిటీ ఆధారంగా ఆ చట్టాలను అమలు చేయాలని సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు విన్నది. బాల్య వివాహాల చట్టాల అమలు తీరును ప్రశ్నిస్తూ ఓ ఎన్జీవో వేసిన పిల్‌పై సుప్రీంలో విచారణ జరిగింది. బాల్య వివాహం జరిపిన కేసుల్లో వ్యక్తులను శిక్షించినా.. పెద్దగా ఏమీ మార్పు జరగడం లేదని కోర్టు తెలిపింది. చట్టాలను అమలు చేయడం అంటే శిక్షించడమే కాదు అని కోర్టు పేర్కొన్నది. పీసీఎంఏ చట్టం అమలు విషయంలో వివిధ వర్గాల ప్రజల మధ్య సహకారం అవసరం అని కోర్టు తెలిపింది. చట్టాల అమలుతో లక్ష్యాలు సాధించేందుకు కొన్ని మార్గదర్శకాలను కోర్టు సూచించింది. తాము సూచించిన మార్గదర్శకాలను అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖకు ఆదేశాలు ఇచ్చారు.

# సద్గురుకి ఉపశమనం..
# ఇషా ఫౌండేషన్‌పై కేసు విషయంలో ఊరట

సద్గురు జగ్గీ వాసుదేవ్ ఇషా ఫౌండేషన్‌కు సుప్రీంకోర్టు నుంచి ఉపశమనం లభించింది. ఈ క్రమంలో ఇషా ఫౌండేషన్‌పై కేసులన్నింటినీ సుప్రీంకోర్టు రద్దు చేసింది. కోయంబత్తూర్‌లోని జగ్గీ వాసుదేవ్‌కి చెందిన ఇషా ఫౌండేషన్‌లో తన ఇద్దరు కూతుళ్ల బ్రెయిన్‌వాష్ చేసి బలవంతంగా జీవించేలా చేశారని ఓ తండ్రి హెబియస్ కార్పస్ పిటిషన్‌లో ఈ ఫౌండేషన్‌పై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మహిళలిద్దరూ పెద్దవాళ్లేనని తీర్పునిచ్చింది. అక్కాచెల్లెళ్లిద్దరూ తమ ఇష్టానుసారం ఇషా ఫౌండేషన్‌లో నివసిస్తున్నామని కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. అయితే ఇద్దరు సోదరీమణుల ప్రకటన తర్వాత సద్గురు జగ్గీ వాసుదేవ్ ఉపశమనం పొందారు.



**ప్రభుత్వం**

మేము ఇద్దరు మహిళలతో మాట్లాడి రికార్డ్ చేశామని, వారిద్దరూ తమ ఇష్టానుసారం అక్కడ నివసిస్తున్నారని ఇలాంటి క్రమంలో హెబియస్ కార్పస్ పిటిషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అయితే తమ ఉత్తర్వులు పోలీసుల విచారణను ఆపలేవని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆశ్రమంలో ఏదైనా లోటు ఉంటే తమిళనాడు ప్రభుత్వం పరిశీలించవచ్చని తీర్పును వెలువరిస్తూ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తండ్రులు వారి కుమార్తెలను కలుసుకోవచ్చన్నారు. తండ్రితో కూడా మాట్లాడి ఎదిగిన తన పిల్లల జీవితాలను నియంత్రించలేరని పేర్కొన్నారు.

**స్టేటస్ రిపోర్ట్**

ఇషా ఫౌండేషన్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఈరోజు మాట్లాడుతూ తమిళనాడు పోలీసుల స్టేటస్ రిపోర్టులో కూడా మహిళలు తమ ఇష్టానుసారం ఆశ్రమంలో నివసిస్తున్నారని చెప్పారు. మహిళలను అక్రమంగా బందీలుగా ఉంచినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు కోర్టుకు తెలిపారు. ఆశ్రమంలో మహిళలు, మైనర్ పిల్లలు ఉన్నప్పుడు, అంతర్గత ఫిర్యాదుల కమిటీ (%×జజ%) అవసరం. ఇది ఏదైనా సంస్థను అప్రతిష్టపాలు చేయడానికి ఉద్దేశించినది కాదు. కానీ కొన్ని అవసరాలు తప్పనిసరిగా పాటించాలి.

**జగ్గీ వాసుదేవ్ ఎవరు?**

భారతదేశంలోని అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో సద్గురు జగ్గీ వాసుదేవ్ కూడా ఒకరు. ఆయన ప్రస్తుతం ఇషా ఫౌండేషన్ (సద్గురు జగ్గీ వాసుదేవ్ ఇషా ఫౌండేషన్) కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. బాలికల నిర్ణయం దృష్ట్యా సుప్రీంకోర్టు ఈ కేసును ముగించింది. సద్గురు జగ్గీ వాసుదేవ్‌కి వివిధ సోషల్ మీడియా సైట్‌లలో కోట్లాది మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇద్దరు అమ్మాయిలను బలవంతంగా సన్యాసులుగా చేసి తన కేంద్రంలో బంధించారనేది ఆయనపై వచ్చిన ఆరోపణ.

## సత్యమేవ జయతే..
## జైలు నుంచి విడుదల కాగానే తొలి రియాక్షన్



**న్యూఢిల్లీ:** మనీ లాండరింగ్ కేసులో బెయిలు మంజూరు కావడంతో ఆప్ నేత, ఢిల్లీ మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ శుక్రవారం సాయంత్రం తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ముఖ్యమంత్రి అతిషి, ఆప్ కీలక నేతలు సంజయ్ సింగ్, మనీష్ సిసోడియా తదితరులు జైలు బయట సత్యేంద్ర జైన్‌కు సాదర స్వాగతం పలికారు. బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు తీసుకున్న నిర్ణయంపై సత్యేంద్ర జైన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది సత్యానికి దక్కిన విజయమని అభివర్ణిస్తూ 'సత్యమేవ జయతే' అంటూ తన సంతోషాన్ని పంచుకున్నారు. మొహల్లా క్లినిక్, ఉచిత మందులు, పలు ఆరోగ్య పథకాలతో ఢిల్లీ మోడల్‌ను తీర్చిదిద్దడంలో సత్యేంద్ర జైన్ కృషి శ్లాఘనీయమని సంజయ్ సింగ్ అన్నారు. ఆప్ కార్యకర్తలు, నేతలకు ఇది పెద్దవార్త అని, 873 రోజులులో జైలులోనే ఉండి, 36 కిలోల బరువు తగ్గిపోయారని, ఆయినప్పటికీ ఆయనలో చెక్కుచెదరని స్ఫూర్తికి తాను సెల్యూట్ చేస్తున్నని చెప్పారు. సత్యేంద్ర జైన్, అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ తప్పుడు అభియోగాలు మోపి ఈడీతో జైలుకు పంపించిందని మనీష్ సిసోడియా ఆరోపించారు. దీంతో ఢిల్లీ ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, తమ నేతలు ఒక్క రూపాయి పోగుచేసుకున్నట్టు కూడా నిరూపించలేక పోయారని, ఇప్పటికైనా ప్రధాని, బీజేపీ ఢిల్లీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సత్యేంద్ర జైన్‌కు బెయిలుతో ఆప్‌కు మరింత బలం చేకూరిందని ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు ఆప్ సర్వసన్నద్ధంగా ఉందని ఆప్ మరో నేత సౌరభ భరద్వాజ్ ధీమా వ్యక్తం చేశారు.

## స్వాధీనం చేసుకున్న ఈవీఎంలను అప్పగించండి..
## హైకోర్టులో ఈసీ పిటిషన్



ముంబై: స్వాధీనం చేసుకున్న ఈవీఎంలను అప్పగించాలని ఎన్నికల సంఘం (ఈసీ) కోరింది. జిల్లా ఎన్నికల అధికారి వద్ద ఉన్న 1,944 బ్యాలెట్ యూనిట్లు, 1,944 కంట్రోల్ యూనిట్లను విడుదల చేయాలని అభ్యర్థించింది. బాంబే హైకోర్టులో ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలోని రత్నగిరి-సింధుదుర్గ్ నియోజక వర్గం ఫలితాలపై వివాదం తలెత్తింది. బీజేపీ అభ్యర్థి నారాయణ్ రాణే ఎన్నికను శివసేన (యూబీటీ) మాజీ ఎంపీ వినాయక్ రౌత్ కోర్టులో సవాల్ చేశారు. మోసపూరిత మార్గాల ద్వారా రాణే గెలిచారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆ నియోజకవర్గం ఎన్నికకు సంబంధించిన 1,944 బ్యాలెట్ యూనిట్లు, 1,944 కంట్రోల్ యూనిట్లను సీజ్ చేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో గత ఆరేళ్లుగా జిల్లా ఎన్నికల అధికారి ఆధీనంలో అవి ఉన్నాయి. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి స్వాధీనంలో ఉన్న ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్ల కోసం బాంబే హైకోర్టును ఈసీ ఆశ్రయించింది. అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగం కోసం 1,944 బ్యాలెట్ యూనిట్లు, 1,944 కంట్రోల్ యూనిట్లను రిలీజ్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను హైకోర్టు పరిశీలించనున్నది.

# టమాటాలు రవాణా చేస్తున్న లారీ బోల్తా..

లక్నో: టమాటాలు రవాణా చేస్తున్న లారీ బోల్తాపడింది. దీంతో అందులోని టమాటా పెట్టెలు, టమాటాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం రేటు పెరిగిన టమాటాలను ఎవరూ ఎత్తుకెళ్లకుండా రాత్రంతా అక్కడ కాపలా కాశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బెంగళూరు నుంచి ఢిల్లీకి 18 టన్నుల టమాటాలు రవాణా చేస్తున్న లారీ, మంగళవారం రాత్రి పది గంటల సమయంలో కాన్పూర్ సమీపంలో ప్రమాదానికి గురైంది. రోడ్డుపై ఆవును గుర్తించిన లారీ డ్రైవర్ దానిని తప్పించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో లారీ అదుపుతప్పి ఒక పక్కకు బోల్తాపడింది. లారీ క్లీనర్ స్వల్పంగా గాయపడ్డాడు. స్కూటీపై వెళ్తున్న మహిళ ఆ లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది.

కాగా, లారీ బోల్తాపడటంతో అందులో రవాణా చేస్తున్న టమాటా బాక్సులు రోడ్డుపై పడ్డాయి. దీంతో టమాటాలు చెల్లచెదురయ్యాయి. టమాటా లారీ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన మహిళను హాస్పిటల్‌కు తరలించారు. మరోవైపు ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో టమాటా ధర కిలో వందకు చేరింది. ఈ నేపథ్యంలో రోడ్డుపై పడిన టమాటాలను ఎవరూ ఎత్తుకెళ్లకుండా పోలీసులు రాత్రంతా అక్కడ కాపలా ఉన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# గుర్రాలతో తొక్కించిన నీచ సంస్కృతి నీ కాంగ్రెస్.. టీడీపీలది

**రేవంత్ రెడ్డిపై మండిపడ్డ హరీశ్‌రావు**

**హైదరాబాద్ :** గతంలో ఇదే తెలంగాణ గడ్డపై గుర్రాలతో తొక్కించిన నీచ సంస్కృతి నీ కాంగ్రెస్ పార్టీది.. టీడీపీలది అని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఓట్లేసిన పాపానికి మీరు వాళ్లను ముంచింద్రు.. గుర్రాలతో తొక్కించింద్రు.. అని రేవంత్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు హరీశ్‌రావు. రేవంత్ రెడ్డి.. గుర్రాలతో తొక్కించిన సంస్కృతి నీ కాంగ్రెస్ పార్టీది, నువ్వు గతంలో ఉన్న తెలుగు దేశం పార్టీకి ఉంది తప్ప మాకు లేదు. ఆశా వర్కర్లను, అంగన్‌వాడీలను అసెంబ్లీ ముందు గుర్రాలతో తొక్కించి, వాటర్ క్యాన్లతో కొట్టించిన చరిత్ర నీ కాంగ్రెస్ పార్టీది. పెంచిన కరెంట్ బిల్లులను తగ్గించమని చెప్పితే గుర్రాలతో తొక్కించిన ఘనత గతంలో నువ్వున్న టీడీపీ పార్టీది. గుర్రాలతో తొక్కించే సంస్కృతి మాకు లేనే లేదని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

శత్రుదేశాల మీద దాడికి పోయినట్టు.. రేవంత్ రెడ్డి పేదల ఇంటిమీద దాడి చేస్తున్నాడు. నిర్మాణాత్మకమైన పనితో పని ప్రారంభం కావాలి.. కానీ విధ్వంసంతో నువ్వు పని ప్రారంభం చేస్తున్నావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. మీకు దమ్ముంటే మేము మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి. ఆక్రమణలు చేస్తున్నది పేద ప్రజలు కాదు, నువ్వే అక్రమంగా పేదల భూములు ఆక్రమణలు చేస్తున్నావ్. ఫోర్త్ సిటీ ఎక్కడ పెడుతున్నావ్. రియల్ ఎస్టేట్ చేస్తున్నావ్. ఎందుకు బ్లఫ్ చేస్తున్నావ్. నల్లగొండ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నావ్. రాజకీయాలు చేస్తున్నావ్. నీకు చిత్తశుద్ధి ఉంటే నీకు నల్లగొండ ప్రజల మీద నిజంగా ప్రేమ ఉంటే పారిశ్రామిక వ్యర్థాలు చెరువుల ద్వారా మూసీలో చేరకుండా తీసుకోవాల్సిన చర్యలు ప్రారంభించు. మూసీ పునరుజ్జీవనానికి మేం



వ్యతిరేకం కాదు. నీ బుల్డోజర్ విధానాలకు, మీ రియల్ ఎస్టేట్ దందాలకు మేం వ్యతిరేకం. నువ్వు ఎంత వెకిలి దాడి చేసినా సరే బాధితులైన ప్రజల పక్షాన నిలబడుతం. నీ దుర్మార్గ విధానాలను ప్రతిఘటిస్తం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

నేను మంత్రి అయిన రోజు నువ్వు నా కారు ముందు డ్యాన్స్ చేసినోడివి.. రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చుక్కలు చూపించారు. నిన్న సచివాలయంలో మీడియాతో రేవంత్ రెడ్డి మాట్లాడిన ప్రతి మాటకు హరీశ్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డివి అజ్ఞానపు మాటలు.. ఆలోచన లేని మాటలు అని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇక తనకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని హరీశ్‌రావు ఫైర్ అయ్యారు. 'నాకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ రెడ్డి అంటుండు. ఆ టైమ్‌లో నువ్వు యేడున్నవ్. బీఆర్ఎస్ పార్టీలో నా శిష్యుని కింద ఉన్నవ్. నేను మంత్రి అయిన నాడు నా కారు ముందు నాతో పాటు డ్యాన్స్ చేసినోడివి నువ్వు. నేను మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు గన్ పార్కు వద్ద నా వెనుక నిలబడి.. నువ్వు చిన్నగ ఉంటవ్ కాబట్టి నిక్కి నిక్కి టీవీలో కనబడేందుకు చూసినోడివి నువ్వు.. మా బీఆర్ఎస్ పొత్తుతోనే నువ్వు మొదటిసారి ఎమ్మెల్యే అయినవ్.. నీకు కృతజ్ఞత ఉన్నదా.. బీఆర్ఎస్ పార్టీ మీద..? అసలు కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతికత నీకు ఎక్కడిది..? సోనియా గాంధీ బలిదేవత.. వెయ్యి మందిని చంపింది అన్న నువ్వు ఇవాళ కాంగ్రెస్ గురించి మాట్లాడవడితివి' అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

**గురివింద గింజ తన కింద నలుపు తెల్వదన్నట్టు.. రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు కౌంటర్**

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీకి గుండు సున్న వచ్చిన పార్టీ ఎక్కడైనా ఉందా అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్షానికి ఒక్కసీటు రాని సందర్భం తెలంగాణలో బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందట. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాలేదు. మధ్యప్రదేశ్‌లో కూడా ఒక్క సీటు రాలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీనే ఉంది కదా..? గురివింద గింజ తన కింద నలుపు తెల్వదన్నట్టు.. రేవంత్ రెడ్డి ఏం మాట్లాడుతున్నడో అర్థః కావడం లేదు. ఏదైనా మాట్లాడేముందు హోం వర్క్ చేయాలి.. ఆలోచించి మాట్లాడాలి. ముఖ్యమంత్రిని కదా.. ఏది మాట్లాడినా ప్రజలు నమ్ముతారు. ఏది మాట్లాడినా చెల్లుతది అనుకోవద్దు అని హరీశ్‌రావు మండిపడ్డారు. నగరం మధ్య నుంచి నది పోతున్నది ఒక్క హైదరాబాద్‌లోనే ఉందని సీఎం అంటుండు. గంగా, గోదావరి, కృష్ణా అనేక నదులు ఈ దేశంలోని నగరాల మధ్య గుండా ప్రవహిస్తున్నాయి. ఆ మాత్రం అవగాహన ముఖ్యమంత్రికి లేదా..? ఆ స్క్రిప్టు రైటర్లు సరిగా లేకపోతే వారినైనా మార్చుకోవాలి. ఏ నగరం గుండా ఏ నది పోతుందో.. ఆ వివరాలను సీఎంకు పంపిస్తాను. చదువుకోండి.. ఇంకోసారి తప్పు మాట్లాడొద్దని హరీశ్‌రావు హితవు పలికారు.

# ఎవరికి వారే.. యమునా తీరే...

-మొదటిపేజీ తరువాయి

వివాదాలకు అడ్రెస్ గా నిలుస్తున్నారు. మత మీటర్ లేనిదే కిలో మీటర్ నడవలేని నేతల్లో రాజాసింగ్, బండి సంజయ్ లు ముందుంటారు. గల్లీ లీడర్ ఏం మాట్లాడినా చెల్లుబాటై ఉండొచ్చు. కానీ ఒక గౌరవప్రదమైన పదవుల్లో ఉన్నమనే సోయి లెకుండా నోటికొచ్చింది మాట్లాడుతున్న తీరు ఆ పార్టీలో దుమారం లేపుతున్నాయి. హిందుత్వం ముసుగున రెచ్చగొట్టి రాజకీయాలు చేయడం తప్ప, రాజాసింగ్, బండి సంజయ్ కు ఏం తెలియదనే విమర్శలు వస్తున్నాయి. మంత్రి పదవిలో వుండి నోటికొచ్చింది మాట్లాడటాన్ని ఏమంటారో బండి సంజయ్‌కు కాకపోయిన ఆ పార్టీ హైకమాండ్ కైనా తెలియాలి కదా అని అన్ని పార్టీల నుంచి విమర్శలు వస్తున్నాయి. అంతేకాదు రాజాసింగ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినా తీరు మారలేదనే టాక్ వినిపిస్తోంది. ఇట్లాంటి మత మీటరు కలిగిన నేతలకు గౌరవప్రదమైన పదవులు అప్పగించడం పట్ల బీజేపీజాతీయ నేతలు కూడా ప్రత్యర్థులకు టార్గెట్ అవుతున్నారు. హైదరాబాద్ పేరు మారుస్తాం. మజీదులు తవ్వితే శవాలు వస్తే మీకు, శివ లింగాలు వస్తే మాకు వంటి మాటలు మనుషుల మధ్య విద్వేషాలు పెంచుతాయి తప్ప.. మీ పార్టీ మైలెజ్ పెరుగుతుందని అనుకోవడం అవివేకమే అవుతోంది తప్ప మరోకటి కాదన్న విమర్శలు వస్తున్నాయి. రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన బండి సంజయ్ పై ఇటు పొలిటికల్‌గాను.. కేంద్రమంత్రిగా వ్యవహరిస్తున్న తీరుపై అన్ని వర్గాల్లోను వ్యతిరేకత వస్తుంది. ప్రభుత్వాన్ని పడగొడుతాం, ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారంలోకి వస్తాం, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి వుంటే కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపించే వాళ్ళం, కేసీఆర్‌ఆస్తులను జప్తు చేసేవాళ్లం, కవిత బెయిల్ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యి అభిషేక్ మనుసింగ్ ను తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపించారనే ప్రకటనలు చేసి ఆయన నవ్వుల పాలయ్యారనే టాక్ వినిపించింది. అంతేకాదు కవిత బెయిల్ వచ్చిన రోజే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని బండి సంజయ్ నోరు పారేసుకుని, సుప్రీం కోర్ట్ పరువు తీశారనీ, ఆయనను వెంటనే హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు కూడా వినిపించాయి. సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్ ఏపీసోడ్లో ఆ పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్లే పైడీ రాకేష్ రెడ్డి హిందువులకు చీము నేత్తురు లేదా, గాజులేసుకుని కూర్చొన్నారా అనే రేంజ్ లో విరుచుకుపడ్డారు. ఇక మాధవి లత రూటే సపరేట్. మాటకు ముందు, మాటకు వెనక సనాతనం, హిందుత్వం తప్ప ప్రజలు, ప్రజా సమస్యలు అనే ముచ్చటే వుండదనే టాక్ ఉంది. ముత్యాలమ్మ టెంపుల్ అంశంలో ఒక కేంద్ర మంత్రి సమగ్ర విచారణ జరగాలని అంటారు, ఇంకో కేంద్రమంత్రి వెల్లి నోరు పారేసుకుంటున్నారు. బీజేపీ చేస్తేనే హిందుత్వ యాగాలా..? పూజలా..? మిగిత ఎవరు చేసినా అవి హిందుత్వ యాగాలు పూజలు కాదా..? బీజేపీ నాయకులే హిందువులా ఇంకేవరు హిందువులు కాదా అనే ప్రశ్నలు అన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. తాజాగా ఆ పార్టీ నిజమాబాద్ ఎంపీ ధర్మాపురి అరవింద్ ఆ జాబితాల్లోకి చేరారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్ ఎపిసోడ్ లో స్పందించిన ఆయన నుపుర్ శర్మకు మద్దతు తెలిపినందుకు రాజస్థాన్ లో ఒకర్ని గొంతు కోసి చంపేశారనీ, దాన్ని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. అంటే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే గొంతులు కోసే పద్ధతిని ప్రోత్సహిస్తారా..? లేక బీజేపీ అధికారంలో వున్న రాస్ట్రాలలో గుడులు, మజీదులు, చర్చీలు దాడులకు గురికావడం లేదా అన్న ప్రశ్నలకు అరవింద్ సమాధానం చెప్పాలంటున్నారు. అంతేకాదు బీజేపీ ఎంపీనని మర్చిపోయినట్లు సొంత పార్టీపైనే నిప్పులు చెరిగిన ఆయన దెబ్బకు ముత్యాలమ్మ ఎపిసోడ్ సైడ్ అయిపోయింది. మొత్తం మీదా బీజేపీలో ప్రజా ప్రతినిధులు వివాదాస్పద వాఖ్యలతో అసలే అంతమాత్రంగా ఉన్న పార్టీ పరువును మరింత బజారున పడుస్తున్నారని కాషాయ కేడర్ అసహనం వ్యక్తం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో పుంజుకోవాలని పార్టీ పెద్దలు కంటున్న కలలు కల్లలుగానే మిగిలిపోతాయంటున్నారు

## 8 దేవస్థానాలలో ఆన్లైన్ సేవలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో సేవలను బుక్ చేయడం ఇప్పుడు మరింత సులభతరంగా మారింది. ఈ సేవలు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉండనున్నాయి. దీని ద్వారా భక్తులు ఇంటి వద్ద నుంచే తమ పూజలు, హాల్ బుకింగ్స్ వంటి అవసరాలను పూర్తి చేసుకోవచ్చు. రాష్ట్రంలోని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, వరంగల్‌లోని రుద్రేశ్వర ఆలయం (రామప్ప దేవాలయం), వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, కాళేశ్వరం శివ ఆలయం వంటి ప్రసిద్ధ దేవాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. అనేక ప్రసిద్ధ దేవాలయాలు ఇప్పుడు తమ సేవలను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందిస్తున్నాయి. భక్తులు తమకు కావాల్సిన పూజలను లేదా వివాహాల కోసం హాల్‌లను ముందుగానే బుక్ చేసుకోవచ్చు. ఈ విధానం భక్తులకు చాలా సౌలభ్యంగా ఉంటుంది, ముఖ్యంగా శుభ ముహూర్తాల సమయంలో వివాహాల సంఖ్య ఎక్కువగా ఉండే కారణంగా, ఫంక్షన్ హాల్స్ కోసం పోటీ పెరుగుతుంది. ఈ సేవల కోసం ప్రత్యేక వెబ్‌సైట్లు ఏర్పాటు చేయబడ్డాయి, అక్కడ భక్తులు ఆలయాలకు వెళ్లకుండా ఆన్‌లైన్‌లో సేవలను బుక్ చేసుకోవచ్చు. పూజల రుసుములు, వివాహాల కోసం హాల్స్ ఖాళీగా ఉన్న తేదీలు వంటి వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. సుందరాచలం శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం వంటి దేవాలయాలు కూడా ఆన్‌లైన్ బుకింగ్‌ను ప్రారంభించాయని కథనం తెలియజేస్తుంది. ఆన్లైన్ బుకింగ్ అన్ని ం ంజూజూ టనీశ్రీతినీ ద్వారా చేసుకోవచ్చు ప్రసాదాలను సైతం ఇంటి వద్ద నుండే బుక్ చేసుకునే వెసలు బాటను కల్పించారు. దీంతోపాటు దేవస్థానం యొక్క చరిత్రను సైతం ఆన్లైన్లో తెలుసుకునే విధంగా యాప్ను తీర్చిదిద్దారు. మరోవైపు స్వామివారి సేవలకు సంబంధించిన వాటిని సైతం ఆన్లైన్ సదుపాయాన్ని కల్పించారు. సుప్రభాతం అభిషేకం సహస్రనామ అర్చన నిత్య కళ్యాణం తోపాటు 11 రకాల పూజలను ఆన్లైన్ సదుపాయాన్ని కల్పించారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 8 దేవస్థానాలలో ఆన్లైన్ సదుపాయాన్ని కల్పించారు. ఈ సదుపాయం మరో 39 ప్రధాన ఆలయాలకు సైతం విస్తరించనున్నారు. ఆన్లైన్లోనే టికెట్ కొనుక్కోవడం దానికి సంబంధించిన సాఫ్ట్వేర్ను దేవస్థానంలో అమర్చడం ద్వారా ఇంటి వద్ద నుండే దైవదర్శనం చేసుకోవడంతో పాటు స్వామివారి సేవలను పాల్గొనే సదుపాయాన్ని తీసుకొచ్చారు. మీసేవ కేంద్రాల వద్ద కూడా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

# ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా చేరడం లేదు..
# ఏమిటీ పరిణామం.. ఎందుకీ దుస్థితి?



**హైదరాబాద్ :** సర్కార్ ఉద్యోగం కోసం గ్రామీణ ప్రాంత అభ్యర్థులు సిటీకి వచ్చి మరీ కష్టపడుతుంటారు. ఏళ్లుగా ఖర్చులు చేస్తూ.. నిద్రాహారాలు మాని కష్టపడి చదువుతారు. అయితే.. ప్రభుత్వ కొలువు దక్కినా కొందరు గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగం చేసేందుకు అభ్యర్థులు అంతగా ఆసక్తి చూపడం లేదు. దేశంలో ప్రభుత్వ ఉద్యోగం కోసం లక్షలాది యువత ఎదురుచూస్తూనే ఉంది. డిమాండుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించకపోవడంతో నానాటికీ నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. అయితే.. ఇక్కడ మాత్రం వింత పరిస్థితి కనిపించింది. ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ జాయిన్ కాకుండా కొంత మంది దూరంగా ఉండిపోయారు. అది అక్కడో ఇక్కడో కాదు.. తెలంగాణ రాష్ట్రంలోనే కనిపించిన పరిస్థితి. ఉద్యోగానికి ఎంపికై కూడా పదుల సంఖ్యలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాకపోవడంపై ఆశ్చర్యం నెలకొంది. సర్కార్ ఉద్యోగం కోసం గ్రామీణ ప్రాంత అభ్యర్థులు సిటీకి వచ్చి మరీ కష్టపడుతుంటారు. ఏళ్లుగా ఖర్చులు చేస్తూ.. నిద్రాహారాలు మాని కష్టపడి చదువుతారు. అయితే.. ప్రభుత్వ కొలువు దక్కినా కొందరు గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగం చేసేందుకు అభ్యర్థులు అంతగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో చేయడం ఇష్టం లేకనో.. ఆ కొలువులు లేకనో కానీ నియామక పత్రాలు అందుకున్న చాలా మంది ఇప్పటికీ జాయిన్ కాకపోవడం ఆందోళన కలిగించే అంశం. టీజీపీఎస్సీ ద్వారా రాష్ట్ర నీటి పారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ)ల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. అందులో భాగంగా మొత్తంగా 687 మంది ఎంపికయ్యారు. 674 మంది మాత్రమే సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారు. వారంతా నియామకపత్రాలు అందుకున్నారు. మిగిలిన 13 మంది మాత్రం సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరవ్వలేదు. నియామకపత్రాలు అందుకున్న వారు ఈనెల 25 నాటికి పోస్టింగ్ వచ్చిన చోట రిపోర్టింగ్ చేయాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు కేవలం 310 మంది మాత్రమే రిపోర్టు చేశారు. గత నెల 26న నియామక పత్రాలు అందజేయగా.. రిపోర్టు చేయడానికి 8 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. యువ ఇంజినీర్లకు తొలి పోస్టింగును గ్రామీణ ప్రాంతాల్లోని ఇస్తామని, ఎలాంటి ఒత్తిళ్లు తీసుకురావద్దని రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోస్టింగ్ ఇచ్చే సమయంలో చెప్పారు. అన్ని రకాల సదుపాయాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఇక. హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్ పరిధిలో 10 మంది ఏఈఈలకు పోస్టింగ్ ఇస్తే ఇప్పటికీ 9 మంది రిపోర్టు చేశారు. మహబూబ్‌నగర్ సీఈకి 48 మందిని కేటాయిస్తే కేవలం 8 మంది రిపోర్టు చేశారు. ఇక నల్లగొండ సీఈకి 76 మందిని కేటాయిస్తే 49 మంది, సూర్యాపేటకు 32 మందిని కేటాయిస్తే కేవలం ఇద్దరు మాత్రమే రిపోర్టు చేశారు. ఆదిలాబాద్ సీఈకి 24 మందిని కేటాయిస్తే 15 మంది, వనపర్తికి 53 మందిని కేటాయిస్తే 16 మంది, వరంగల్‌కు 30 మందిని కేటాయిస్తే కేవలం ఏడుగురు మాత్రమే రిపోర్టు చేశారు. అలాగే.. గజ్వేల్ పరిధిలో 72 మందిని కేటాయిస్తే 12 మంది, కరీంనగర్ సీఈకి 45 మందిని కేటాయిస్తే 14 మంది మాత్రమే ఇప్పటివరకు విధుల్లో చేరారు. ఈ 8 ఎనిమిది రోజుల్లో మిగితా క్యాండిడేట్స్ విధుల్లో చేరుతారా..? లేదంటే జాబ్స్‌ను వదిలేస్తారా..? అనేది తెలియకుండా ఉంది.

## మూసీ నీళ్లతో స్నానం చేసేలా... తాగేలా బాగు చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

జీవించే పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అందుకే మూసీ ప్రక్షాళన చేపట్టామన్నారు. మూసీ నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామన్నారు. మూసీ నిర్వాసితుల్లోని ఒక్కో మహిళకు రూ.2 లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో రూ.1.4 లక్షలు ఉచితంగా ఇస్తున్నామని, మిగతా మొత్తం నెలకు రూ.2 వేలు మూడేళ్ల పాటు చెల్లించాలన్నారు.

## యూనివర్సిటీలకు వీసీల నియామకం..

**హైదరాబాద్ :** తెలంగాణలోని 9 యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వీసీల నియమాక దస్త్రంపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీగా వీసీగా కుమార్, కాకతీయ యూనివర్సిటీ వీసీగా ప్రతాప్ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీగా అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్సిటీ వీసీగా యాదగిరి రావు, పాలమూరు యూనివర్సిటీ వీసీగా జీఎన్ శ్రీనివాస్, తెలుగు యూనివర్సిటీ వీసీగా నిత్యనందరావు, శాతవాహన యూనివర్సిటీ వీసీగా ఉమేశ్ కుమార్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వీసీగా అల్దాస్ జానయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీగా ప్రొఫెసర్ రాజిరెడ్డి నియామకం అయ్యారు.

## తెలంగాణ ప్రభుత్వానికి గౌతమ్ అదానీ భారీ విరాళం

-మొదటిపేజీ తరువాయి

కాలంలో ఈ యూనివర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగుతాయి.

**భవిష్యత్తులో కూడా..**

సమావేశం అనంతరం గౌతమ్ అదానీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చొరవతో రేవంత్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఈ క్రమంలో యువత భవిష్యత్తును రూపొందించడం మాత్రమే కాదు.. ప్రకాశవంతమైన, సంపన్నమైన భారతదేశం కోసం అనంతమైన సామర్థ్యాన్ని, రాబోయే తరాలను ఇక్కడ సృష్టించనున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు యువత సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మరింత మద్దతు ఇస్తామని అదానీ హామీ ఇచ్చారు.

**రాహుల్ స్పందిస్తారా**

అయితే గౌతమ్ అదానీ, రేవంత్‌రెడ్డి కలవడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఇరువురు నేతలు సమావేశమయ్యారు. గౌతమ్ అదానీ గ్రూప్ తెలంగాణలో రూ. 12,400 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఎంఓయూపై కూడా ప్రస్తావించారు. అయితే గతంలో రాహుల్ గాంధీ గౌతమ్ అదానీపై విమర్శలు చేశారు. కానీ ప్రస్తుతం మాత్రం తెలంగాణలో పెట్టుబడులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌతమ్ అదానీకి స్వాగతం పలకడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మరి ఈ విషయంలో రాహుల్ గాంధీ స్పందిస్తారా లేదా అనేది చూడాలి మరి.

**అదానీ ఫౌండేషన్ 19 రాష్ట్రాల్లో**

అదానీ ఫౌండేషన్ 19 రాష్ట్రాల్లోని 6,769 గ్రామాల్లో పని చేస్తోంది. ఈ సమయంలో ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ ప్రీతి అదానీ నాయకత్వంలో సంస్థ సుమారు 91 లక్షల మంది జీవితాలకు సానుకూల దిశను అందించింది. ఈ ఫౌండేషన్ దాదాపు 94 %జూ=% సైట్లలో పని చేస్తోంది.

**త్వరలోనే కోర్సులు ప్రారంభం**

మరోవైపు ఇటీవల తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించగా.. మరికొన్ని రోజుల్లో కోర్సులు కూడా మొదలుకానున్నాయి. మొదటగా నాలుగు కోర్సులను ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వాటిలో లాజిస్టిక్స్ అండ్ ఈ కామర్స్, హెల్త్ కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ ఉన్నాయి. ఈ కోర్సులలో చేరాలనుకునే వారు అక్టోబర్ 29లోపు అధికారిక వెబ్‌సైట్ %ళ్ట్రిజూం://ఎఱంబ.ఱఅ%/ ద్వారా అప్లై చేసుకోవాలి. నవంబర్ 4 నుంచి కోర్సులు మొదలుకానున్నాయి.

## ఉచిత బస్సు ప్రయాణం స్కీంలో 100 కోట్ల మంది మహిళలు ప్రయాణించారు!: పొన్నం ప్రభాకర్

**ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో పథకాన్ని అమలులోకి తెచ్చామన్న మంత్రి**

**తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులకుప్పగా మార్చిందని విమర్శ**

**ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామన్న పొన్నం ప్రభాకర్**

ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 100 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 48 గంటల్లోనే ఈ పథకాన్ని అమలులోకి తెచ్చామన్నారు. గద్వాలలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్టం ఏర్పడినప్పుడు మిగులు రాష్టంగా ఉన్న తెలంగాణను అప్పులమయంగా మార్చారని బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించారు. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును తెలంగాణపై మోపారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికి రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రానివారు స్థానిక కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీకి కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామన్నారు. పాలమూరు ప్రాజెక్టుపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

## రేవంత్‌పై మంత్రులు కుట్ర పన్నుతున్నారు..



-మొదటిపేజీ తరువాయి

తప్పవని బండి సంజయ్ అన్నారు. జనంలో రేవంత్‌కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహారిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని.. పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు. విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు. 'రాత్రంతా లాటీ చేస్తారా, మీకు కేసీఆర్?కు తేడా ఏంటీ' అని బండి సంజయ్ ప్రశ్నించారు. "15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి..60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటారా.. ఇంతకంటే సిగ్గు ఉంటుందా.. కేసీఆర్ దారిలోనే మీరూ వెళ్తారా.. కేసీఆర్, రేవంత్ రెడ్డి దొందూ దొందే..మాజీ మంత్రి కేటీఆర్?కు కొంచెమన్నా సిగ్గుందా.. గ్రూప్-1 ఉద్యోగులకు బ్రాండ్ అంబాసిడర్ లాగా ఫోజ్ ఇస్తున్నావా. 30 లక్షల నిరుద్యోగుల ఉసురు కేసీఆర్?కే తగులుతుంది. కేసీఆర్, కేటీఆర్?లను ఎవరూ నమ్మరు. నేనూ అశోక్ నగ?ర్?కు వెళ్తా. నిరుద్యోగుల కంటే నాకు కేంద్ర మంత్రి పదవి ఎక్కువ కాదు" అని బండి సంజయ్ అన్నారు.

## సంపాదకీయం

# పోలీసులు త్యాగధనులు


సమాజంలోని గౌరవప్రదమైన వృత్తుల్లో పోలీసు ఉద్యోగంకూడా ఒకటి. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, ఘోరాలు, విధ్వంసాలూ జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ ఇది. వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పోలీసుల పాత్ర చాలా కీలకం. పోలీసులను, పోలీసు వ్యవస్థను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారు. ఎందుకంటే, శాంతి భద్రతల పరిరక్షణలో వారు పోషిస్తున్నపాత్ర అనుపమానం. ప్రపంచమంతా గాఢనిద్రలో ఉన్నప్పుడు పోలీసులు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా శ్రమిస్తారు. కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలు, పబ్బాల్లాంటి సంతోష కార్యాలను కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, ప్రజలకోసమే మరణించే పోలీసులకు, ప్రాణాలను పణంగా పెట్టి వారుచేస్తున్న త్యాగాన్ని గౌరవించడం, వారిపట్ల సదభిప్రాయం కలిగి ఉండడం మనందరి బాధ్యత. సరే.. మంచివాళ్ళు, చెడ్డవాళ్ళు అన్నిచోట్లా ఉంటారు.. పోలీసులూ దీనికి మినహాయింపుకాదు. అది వేరే విషయం. ఖాకీ డ్రస్సువేసుకోగానే కళ్ళునెత్తికెక్కి, ప్రజలను చులకనగా చూసే ఖాకీచకులు కొందరుంటారు. కేవలం కొందరివల్ల మొత్తం వ్యవస్థను తప్పు పట్టలేం. పోలీసుల్లో అత్యుత్తమ మానవ విలువలు పాటించేవాళ్ళూ ఉన్నారు. ఇప్పుడీ ప్రస్తావన ఎందుకంటే, ఈరోజు (అక్టోబర్ 21) పోలీసు అమర వీరుల సంస్మరణ దినం కాబట్టి. 1959 లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిన రోజు కాబట్టి, ఈరోజును ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటారు. భారత్ – చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలో గల హాట్ స్ప్రింగ్స్ అనే ప్రదేశంలో 1959 అక్టోబర్ 21న చైనా సైనికులు దాడి చేసిన సంఘటనలో 10 మంది సిఆర్‌పిఎఫ్ జవానులు నేలకొరిగారు. అప్పటి నుంచి వారిని స్మరించుకుంటూ ప్రతి యేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపు కుంటున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీసు శాఖ అమరవీరుల దినోత్సవాన్ని జరుపు కోవడం ఆనవాయితీగా వస్తున్నది. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పించి, వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని ప్రతిన బూనడానికి పోలీసు అమరవీరుల దినోత్సవం వేదికగా నిలుస్తోంది. ఖాకీ యూనిఫాంలో ప్రజలకు సహజ స్నేహితులుగా కనిపించే పోలీసులను చూస్తే ఆపదలో ఉన్నవారికి కొండంత ధైర్యం. పోలీసులు కూడా కట్టుకున్నవారిని, కన్నబిడ్డలను విడిచి విధి నిర్వహణే పరమావధిగా ప్రాణాలను తృణప్రాయంగా త్యాగంచేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. చైనా యుద్ధం నుంచి నేటి అతర్గత భద్రత కోసం సాయుధ సంఘర్షణలో ప్రతి నిత్యం చావుబ్రతుకుల మధ్య పోరాటం సాగిస్తూనే వున్నారు. ధర్మ సంరక్షణార్థం తమ విలువైన ప్రాణాలను తృణపాయంగా అర్పిస్తూనే ఉన్నారు. వారు వేసుకునే ఖాకి దుస్తుల వెనుక కారుణ్యం, కన్నీరు దాగి ఉన్నా వత్తి ధర్మానికి తలొగ్గి ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రజా రక్షణలో అమరులైన పోలీసులెందరో... అసాంఘిక శక్తులను అణిచే క్రమంలో నిరంతరం కషి చేస్తూ విధి నిర్వహణలో సమిధలైనవారూఎందరో... విధి నిర్వహణ అనేది బాధ్యతతో కూడుకున్నది. అందునా పోలీసుల విధి నిర్వహణ మరింత బాధ్యతతో, మరింత శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగులకులాగా కొన్ని గంటలకు పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఏదన్నా ఉన్నదంటే అది పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ఏ అవసరం, ఏ ఆపద వచ్చినా ముందు గుర్తుకొచ్చేది పోలీసులే, ఆశ్రయించేది వారినే. ఏ వేళయినా, ఎలాంటి పరిస్థితులయినా అన్ని వేళల్లో ముందుండేదివాళ్ళే. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసుల కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే క్రమంలో ప్రాణాలర్పించిన పోలీసులు అనేకమంది. సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడంలో వారికి వారే సాటి. కోవిడ్ 19 సమయంలో ముందువరుసలో నిలబడి వారు నిర్వహించినపాత్ర సదా స్మరణీయమే. కాకపోతే అప్పుడప్పుడూ అవసరాన్నిబట్టి కాస్తకరుకుదనం ప్రదర్శిస్తూ ఉంటారు. ఖాకీడ్రస్ కరుకుదనం వెనుక ఉన్నదికూడా మనిషే కాబట్టి మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిజానికి, నిద్రాహారాలు మాని విధులు నిర్వహించే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. సమయపాలన లేని విధులు, పైఅధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు... ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తించడం లేదని చాలామంది పోలీసులు వాపోతున్నారు. పోలీసులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు విభిన్నం. వీరికి పని గంటలతో సంబంధం ఉండదు. నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రతిక్షణం ఆలోచించాల్సిందే. దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడి కారణంగా రకరకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. దాదాపు 80 శాతం మంది తలనొప్పి, బీపీ, మధుమేహం, మెడ, వెన్నునొప్పి ఇలా ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. హెూంగార్డు, కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుళ్ల పరిస్థితి మరీ దారుణం. డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే. బందోబస్తుల్లో పాల్గొనేవారి పరిస్థితి సరేసరి. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. అనునిత్యం అప్రమత్తంగా ఉండి శాంతి భద్రతలను కంటికి రెప్పలా కాపాడి విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాలకు తగిన సహాయం అందించటలో ప్రభుత్వాలు విఫలమయ్యాయంటూ అమర వీరుల కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తూ, సంస్మరణ దినం రోజు మాత్రమే గుర్తుకు వస్తున్నామని మళ్లీ ఏడాది వరకు తమ కుటుంబాలను పట్టించుకునే వారే ఉండరని వాపోతున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉంది. తీవ్రవాద, ఉగ్రవాద దాడులతో పాటు అసాంఘిక శక్తుల దాడిలో విధి నిర్వహణలో వీరమరణం పొందిన వారి కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. అప్పుడే భవిష్యత్తులో పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు వచ్చేవారికి ఒక భరోసా లభిస్తుంది. విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపినట్లవుతుంది. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం యొక్క అసలు ఉద్దేశం ఇదే. ఏది ఏమైనా వృత్తిధర్మానికి తలవంపులు తేకుండా, సమాజంలో శాంతి భద్రతల బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్న పోలీసు అన్నలందరికీ సెల్యూట్ చేద్దాం. ఏమంటారు?

# జర్నలిస్టులకు ఆదర్శం విద్వాన్ విశ్వం



రాజకీయం, సాహిత్యం, పత్రికా రచనల మూర్తిమంతం విద్వాన్ విశ్వం. తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి వంటి వామపక్ష రాజకీయ వాదుల సాహచర్యంతో కమ్యూనిస్టుగా తన రాజకీయ జీవితం ఆరంభించిన స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వం. సంస్కృతం, ఆంగ్లం, తెలుగు భాషల్లో పండితులు. చిలుకూరి నారాయణరావు వంటి భాషా శాస్త్రజ్ఞుల శిష్యులుగా మద్రాసులో విద్వాన్ విశ్వం అయ్యారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం బెనారస్ వెళ్ళిన విశ్వానికి మదన మోహన మాలవ్యా లాంటి ప్రముఖుల ప్రశంసలకు పాత్రుడైనాడు. బళ్ళారిలో “ఆకాశవాణి” రహస్య పత్రికను నడిపినందుకు జైలు శిక్ష అనుభవించారు. మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వివిధ హెూదాల్లో పనిచేశాడు.విద్వాన్ విశ్వం (అక్టోబర్ 21, 1915 –అక్టోబర్ 19, 1987) 1915, అక్టోబర్ 21న అనంతపురం జిల్లాలో తరిమెల గ్రామంలో ఒక విశ్వ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన పూర్తి పేరు మీసరగండ విశ్వరూపాచారి. విశ్వం స్వగ్రామంలో చిన్నతనంలో రామాయణం శంకర శాస్త్రి వద్ద సంస్కృతం నేర్చుకున్నాడు. సంప్రదాయ పద్ధతిలో కర్నూలు, ప్రొద్దుటూరులలో సంస్కృత కావ్య నాటక అలంకారాలను, తర్క శాస్త్రాన్ని అభ్యసించాడు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి సంస్కృతం లో, ఆంధ్రంలోనూ విద్వాన్ పట్టా పుచ్చుకున్నాడు. అనంతపురంలో చిలుకూరు నారాయణ రావు వద్ద శిష్యరికం చేశాడు. కాశీ విశ్వ విద్యాలయంలో పరిశోధన చేస్తూ అనారోగ్యం వలన పూర్తి చేయలేక పోయాడు. కాశీ నుండి అనంతపురం తిరిగి రాగానే తరిమెల నాగిరెడ్డితో కలిసి రాజకీయ కార్యకలాపాలు ప్రారంభించాడు. ప్రజలను చైతన్య పరచటానికి గ్రంథ ప్రచురణ అవసరమని భావించి నవ్య సాహిత్యమాల అనే ప్రచురణ సంస్థ ఏర్పాటు చేసి నవ్యసాహితి అనే పత్రికకు సంపాదకత్వం వహించాడు. ఫాసిజం మొదలైన అంశాలపై పుస్తకాలను ప్రచురించాడు. దానితో బ్రిటీషు ప్రభుత్వం రాజద్రోహం క్రింద తరిమెల నాగిరెడ్డిని, విద్వాన్ విశాన్ని అరెస్టు చేసి మొదట బళ్ళారిలోని అల్లీపూర్ జైల్లోనూ ఆ తర్వాత తిరుచిరాపల్లి జైలు లోనూ నిర్బందించింది. తిరుచిరాపల్లి జైలులో విశ్వం బెజవాడ గోపాలరెడ్డి వద్ద బెంగాలీ నేర్చుకున్నాడు. ఈ జైలులో రాజాజీ, టంగుటూరి ప్రకాశం వంటి నాయకుల సాహచర్యం లభించింది. ఈయన అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, రాయలసీమ కాంగ్రెస్ కమిటీ కార్యాలయ కార్యదర్శిగా, అనంతపురం జిల్లా జాతీయ సభకు, జిల్లా లోక జన సంఘానికి, మండల క్షామ నివారణ సభకు, జిల్లా ఆంధ్ర మహాసభకు ప్రధాన కార్యదర్శిగా,జిల్లా రైతు మహాసభకు ఉపాధ్యక్షుడుగా పనిచేశాడు. ఉద్యమం, ఉపన్యాసం మాత్రమే కాకుండా మరింత లోతుగా రాజకీయాలు శాస్త్ర పద్ధతిలో వివరించడానికి పత్రికారంగం వైపు దృష్టి సారించాడు. అడవి బాపిరాజు ఆహ్వానించడంతో మీజాన్ పత్రికలో 1945లో అసిస్టెంట్ ఎడిటర్‌గా చేరి కొంతకాలం పనిచేశాడు. తరువాత విజయవాడలో ప్రజాశక్తి దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్‌గా సుమారు మూడు సంవత్సరాలు పనిచేశాడు. “మీజాన్” పత్రికలో రచనా వ్యాసంగం, “ప్రజాశక్తి”లో సంపాదకత్వం పాండితీ భాషలోనే సులభ శైలిని సాధించ గలిగినా, పరిపాలనా యంత్రాంగపు నిర్బంధాలకు గురయ్యాడు. తర్వాత మద్రాసుకు తరలి వెళ్ళి అక్కడ బాల భారత్ విద్యాలయంలో సంపాదకుడిగా కొన్నాళ్ళు పనిచేశాడు. 1952 ఆగష్టు 15న ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక ప్రారంభమైనపుడు దానిలో ఎడిటర్ ఇన్‌చార్జ్‌గా చేరి 1959 వరకు పనిచేశాడు. 1959లో ఆంధ్రపత్రిక దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్‌గా కొంతకాలం పనిచేసి 1960లో విజయవాడకు వచ్చి ఆంధ్రజ్యోతి దినపత్రికలో అసోసియేట్ ఎడిటర్‌గా పని చేశాడు. మళ్ళీ 1963లో ఆంధ్రప్రభ దినపత్రికకు అసోసియేట్ ఎడిటర్ చేరాడు. 1967లో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికకు సంపాదకుడిగా మారాడు. ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో పదవీ విరమణ చేసిన తరువాత 1981నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణల విభాగానికి ప్రధాన సంపాదకునిగా వ్యవహరించాడు. ఈ సమయంలో విశ్వం కథా సరిత్సాగరాన్ని 12 సంపుటాలుగా తెనుగించాడు. “చందమామ”లో ద్విపద కావ్యం రూపంలో వ్రాసిన పంచతంత్ర కథలను బాపు బొమ్మలతో తి.తి.దే.ప్రచురణగా వెలువరించాడు. బ్రహ్మసూత్రాలు శంకరభాష్యం నాలుగు సంపుటాలను, అథర్వణ వేదాన్ని అనువాదం చేసి ప్రచురించాడు. శ్రీసాధన పత్రిక 1938–1939లో “విశ్వభావన”బీ ఆంధ్రప్రభ వారపత్రిక 1952–1959లో తెలుపు – నలుపుబీ ఆంధ్రపత్రిక దినపత్రిక 1958–1959లో “అవీ – ఇవీ”బీ ఆంధ్రజ్యోతి దినపత్రిక 1960–1962లో “ఇవ్వాళ”బీ ఆంధ్రజ్యోతి దినపత్రికలో టీకా–టిప్పణిబీ ఆంధ్రప్రభ దినపత్రిక 1962–1966, ఆంధ్రప్రభ వారపత్రిక 1967–1987లో మాణిక్య వీణ తదితర శీర్షికలను నిర్వహించారు. 1987 అక్టోబర్ 19వతేదీన తుది శ్వాస వదిలాడు. పత్రికారంగంలో ఉన్నత విలువలు నిలబెట్టిన విశిష్ట పాత్రికేయులుగా నేటి తరం పాత్రికేయులకు విద్వాన్ విశ్వం ఆదర్శప్రాయుడు. విశ్వం గురించి ప్రముఖుల అభిప్రాయాలు దాశరథి...మనస్సు విప్పి మాట్లాడి సాటి రచయితలను తన వాళ్ళుగా భావించి సాటివారి శ్రేయస్సుని కోరేవారు అరుదు. ఆ సద్గుణం మేము విశ్వంగారిలో చూశాము. డాక్టర్ సి. నా. రె...కన్నీటి సుడులెన్నో కూర్చి ‘పెన్నేటి పాట’గా తీర్చి రాళ్ళలో మేల్కొల్పినావు రసదిగ్ధ భావామృతార్చి ‘మాణిక్యవీణ’పై నీవు మత్యంగుళులు సాచినావు పదునైన లోకవృత్తాలు అదునెరిగి పలికించినావు! మిక్కిలినేని....విశ్వం నిండుకుండ. తొణకరు, బెణకరు. భావాల్లో అతివాది. మాటల్లో మితవాది. నిగర్వి. మందహాసంతో అందర్నీ హుందాగా పలకరించే విశాలతత్వం. మెరమెచ్చుల కోసం ఎవర్నీ ఆకాశానికెత్తి పొగడరు. తాను నమ్మిన సత్యాన్ని నమ్రతగా అందలమెక్కిస్తారు.

# అణు భౌతికశాస్త్ర పితామహుడు



ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ (ఆగస్టు 30 1871 – అక్టోబరు 19 1937) న్యూజీలాండ్ కు చెందిన ఒక రసాయన శాస్త్రజ్ఞుడు. ఆయనకు అణు భౌతిక శాస్త్ర పితామహుడు అనే బిరుదు గలదు. రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి (1908) పొందాడు. అణువులలో శక్తితో కూడిన కేంద్రకం వుంటుందని కనిపెట్టాడు. పరమాణువులో ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్ అనే మూడు ముఖ్యమైన మూలకణాలున్నాయి. ఈ కణాలు పరమాణువులో ఏ విధంగా అమరి ఉన్నాయో తెలియజెప్పేదే పరమాణు నిర్మాణం. దీనికి సంబంధించి శాస్త్రవేత్తలు ఎన్నో నమూనాలను ప్రవేశ పెట్టారు. అందులో రూథర్ ఫర్డ్ నమూనా ఒకటి. తను చేసిన ఖ– కణ పరిక్షేపణ ప్రయోగ పరిశీలనల ఆధారంగా ఈ నమూనాని ప్రతిపాదించాడు. అణువు యొక్క రూథర్‌ఫోర్డ్ నమూనా (లేదాగ్రహ మండల నమూనా, ఇదే సిద్దాంతం ఆ తరువాత బోర్ నమూనా లేదా కక్ష్యా నమూనాగా ఏర్పడడానికి దోహద పడింది) ను ప్రతిపాదించాడు. ఆయన రూథర్‌ఫోర్డ్ ఖ–కణ పరిక్షేపణ ప్రయోగాన్ని బంగారు రేకు గుండా ఖ–కణ పరిక్షేపణ ప్రయోగంచేసి కెంద్రకం యొక్క ఉనికిని కనిపెట్టాడు. 1908లో రసాయనిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. న్యూజిలాండ్ లోని నెల్సన్ లో 1871 ఆగస్టు 30న జన్మించిన రూథర్‌ఫర్డ్ కు చిన్నతనం లోనే సైన్స్ పట్ల అభిరుచి కలిగింది. పదేళ్లకే ఎలిమెంటరీ ఫిజిక్స్ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివేశాడు. న్యూజిలాండ్ విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్‌తో చేరిన అతడు బీఏ, ఎమ్ఏ, బీఎస్సీ డిగ్రీలు సాధించాడు. ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తూనే అత్యంత వేగంగా ప్రయాణించే విద్యుదయ స్కాంత తరంగాలను కనిపెట్టి ప్రపంచ రికార్డు సాధించాడు. ఇరవై ఏడేళ్ల వయసులోనే కెనడా లోని మెగిల్ విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి పరిశోధనల్లో నిమగ్నమయ్యాడు. అక్కడే యురేనియం, థోరియంలాంటి రేడియోధార్మిక పదార్థాలు వెలువరించే ఆల్ఫా, బీటా వికిరణాలను ఆవిష్కరించాడు. రేడియో ధార్మిక విఘటనం నియమాలను ప్రతిపాదించాడు. ఒక రేడియో ధార్మిక పదార్థంలో ఉండే సగం పరమాణువులు విఘటనం చెందడానికి పట్టే ‘అర్థ జీవిత కాలం’ ను నిర్వచించాడు. ఈ సూత్రం ప్రకారం రేడియో డేటింగ్ పద్ధతి ద్వారక్వ భూమి వయస్సును కూడా కనుగొనవచ్చని చెప్పాడు. అలాగే కృత్రిమ మూలకాల పరివర్తన ద్వారా నైట్రోజన్‌ను, ఆక్సిజన్‌గా మార్చవచ్చని తెలిపాడు. ఈ పరిశోధనలకు 1908లో నోబెల్ బహుమతి అందుకున్నాడు. కెనడా నుంచి ఇంగ్లండ్ తిరిగి వచ్చిన తర్వాత పలుచటి బంగారు రేకుపై ధనావేశమున్న ఆల్ఫా కిరణాలను ప్రసరింప చేసినప్పుడు 20000 కణాలలో ఒకటి వెనక్కి తిరిగి రావడాన్ని గమనించాడు. అందుకు కారణం పరమాణువులో ధనావేశమున్న కేంద్రకం ఉండటం కారణంగా కేంద్రకంలో ఉండే ప్రోటాన్లు వాటిని వికర్షించడమేనని కనుగొన్నాడు. సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరుగుతున్నట్టే, పరమాణువుల్లోని కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయని ప్రతిపాదించాడు. ఇదే రూథర్‌ఫర్డ్ పరమాణు నమూనాగా పేరొందింది. దీనినే గ్రహమండల నమూనా అంటారు. ఆ తర్వాత కేంద్రకంలో ప్రోటాన్లతో పాటు న్యూట్రాన్లు ఉంటాయని ఊహించాడు. రసాయన చర్యలతో ఒక మూలకాన్ని వేరొక మూలకంగా మార్చలేం. కానీ కేంద్రక చర్యలతో ఒక మూలకాన్ని మరొక మూలకంగా మార్చవచ్చు. స్థిరమైన మూలక కేంద్రకాలను ఖ – కణం లేదా ప్రోటాన్‌తో తాడించడం వల్ల వాటిని వేరొక మూలకాలుగా మార్చొచ్చు. ఈ ప్రక్రియను కృత్రిమ పరివర్తనం అంటారు. రూథర్‌ఫర్డ్ మొదటిసారిగా నత్రజనిని ఆక్సిజన్‌గా మార్చాడు. ఆ విధంగా ఏర్పడిన మూలకాలు కొన్ని రేడియో ధార్మికతను ప్రదర్శిస్తాయి. వాటిని రేడియో ఐసోటోపులు అంటారు. వాటిని మనం వైద్య రంగంలో, వ్యవసాయ రంగంలో, పరిశ్రమల్లో ఉపయో గిస్తున్నాం .ఆయన శిష్యుల్లో చాలా మంది నోబెల్ బహుమతులు సాధించడం విశేషం. అనేక అవార్డులు సాధించిన ఆయన గౌరవార్థం 104 అణుసంఖ్య ఉన్న మూలకానికి రూథర్ ఫోర్డియం అని పేరు పెట్టారు.

# గ్రూప్-1 పరీక్షపై తీర్పు జాప్యం.. అభ్యర్థులకు అన్యాయం!

గ్రూప్–1 అనేది రాష్ట్ర స్థాయిలో ఒక ఉన్నత స్థాయి ఉద్యోగం. ఈ ఉద్యోగాన్ని సాధించాలని నిరుద్యోగి నుంచి చిరుద్యోగి వరకు కలలు కంటారు. స్వరాష్ట్రంలో ఈ పరీక్ష రెండుసార్లు రద్దయి ఈ ఏడాది ఫిబ్రవరిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాత గ్రూప్–1 నోటిఫికేషన్ రద్దు చేసి కొత్తగా జారీ చేశారు. అనంతరం జూన్ 9, 2024న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అయితే, తదుపరి ఈ పరీక్ష కీ విషయంలో అనేక తప్పులు దొర్లాయి. వీటినీ టీజీపీఎస్సీ సరిచేయకుండా మెయిన్స్ రాసే అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. దీంతో చాలామంది అభ్యర్థులు అర్హత కోల్పోయారు. ఈ నేపథ్యంలో ప్రిలిమ్స్ పరీక్షను సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలైనవి. వీటిపై గత నెల రోజులుగా అటు అభ్యర్థులు... ఇటు టీజీపీఎస్సీ న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ సుదీర్ఘ వాదన తర్వాత జడ్జి గారు తీర్పును రిజర్వులో పెట్టి ఈ నెల 15వ తేదీన కేసును కొట్టివేసారు. న్యాయవ్యవస్థలో జరిగిన ఈ జాప్యం వల్ల గ్రూప్–1 ప్రిలిమ్స్ క్వాలిఫై అయినా క్వాలిఫై కానీ అభ్యర్థులు గందరగోళంలో పడ్డారు. అభ్యర్థుల పక్షాన న్యాయం జరగవచ్చని ఎంతోమంది ఆశపడ్డారు. న్యాయం గెలిస్తే మరికొంత మందికి మెయిన్స్ రాసే అవకాశం లభించేది. కోర్టు కేసు నేపథ్యంలో క్వాలిఫై అయిన అభ్యర్థులు సైతం చదువును పక్కన పెట్టి పోరాడారు. కోర్టు తీర్పు అభ్యర్థుల పట్ల సానుకూలంగా రావచ్చని ఎంతోమంది భావించారు. వాస్తవంగా అభ్యర్థుల పక్షాన న్యాయం ఉందనేది న్యాయ నిపుణుల వాదన. టీజీపీఎస్సీ గ్రూపు –1 ప్రిలిమ్స్ పరీక్షలో తప్పుడు కీ విషయంలో తెలుగు అకాడమీని రిఫరెన్స్‌గా చూడలేమని, ఇవి పరిశోధన లేకుండా రాసిన గ్రంథాలని అఫిడవిట్ ఇవ్వడమే దీనికి నిదర్శనం. ఈ నేపథ్యంలో కనీసం గౌరవ హైకోర్టు అయినా జోక్యం చేసుకుని తెలుగు అకాడమీ పుస్తకాల ప్రామాణికతను నిర్ధారించి, అభ్యర్థుల పక్షాన నిలబడుతుందని అనుకున్నారు.

తప్పుడు సమాధానాల విషయంలో కోర్టు తుది తీర్పులో మరోసారి నిపుణుల కమిటీకి సిఫార్సు చేస్తుందని మెజార్టీ అభ్యర్థులు భావించారు. మరోవైపు ప్రధాన సమస్యగా ఉన్న రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఉల్లంఘించే జీవో 29 పై ఊసే లేదు. ఎస్టీ రిజర్వేషన్, స్పోర్ట్స్ కోట, ఈడబ్ల్యూఎస్ వంటి కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కానీ వీటినీ కాదని కోర్టు తీర్పు ఏకపక్షంగా ఉండడంతో గ్రూప్–1 ఆశావాహుల్లో అసంతృప్త జ్వాలలు రగులుతున్నాయి. ఇప్పటికే గ్రూప్ –1 అభ్యర్థులు అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్ దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు దిగారు. తెలంగాణ గ్రూపు –1 పై జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేస్తూ అభ్యర్థులు భారత ప్రధానికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖలు కూడా రాశారు. వాస్తవంగా గ్రూప్–1 ప్రిలిమ్స్ కీ విషయంలో అభ్యర్థులు పలు మార్లు టీజీపీఎస్సీకీ వినతి పత్రం ఇచ్చారు. కానీ బోర్డు ఆ దిశలో ఆలోచించకుండా ముందుకెళ్లడంతో అభ్యర్థులు న్యాయం కోసం కోర్టు చుట్టూ తిరిగారు. కోర్టు సుదీర్ఘ వాదనలు విని మెయిన్స్ ఎగ్జామ్‌కు ముందు కేసును కొట్టివేసింది. న్యాయమైన ఈ కేసులో ప్రతికూల తీర్పు నిజాయితీ గల అభ్యర్థులకు పాలిట శాపంగా మారింది. ఇదే తీర్పును నెల రోజులు కిందటే ఇచ్చుంటే అభ్యర్థుల గందరగోళానికి తెరపడేది. చదువుపైన దృష్టి పెట్టేవారు. న్యాయంలో జాప్యం వలన న్యాయం తిరస్కరణ అనే వాస్తవం ఈ కేసులో స్పష్టంగా కనబడుతుంది. హైకోర్టు తన తీర్పులో విద్యా సంబంధిత విషయాల్లో నిపుణుల అభిప్రాయాలే కీలకంగా ఉంటాయని, కోర్టులు జోక్యం చేసుకోవడానికి అవకాశం ఉండదని తేల్చి చెప్పింది. టీజీపీఎస్సీ నియమించిన నిపుణుల కమిటీ జవాబుల పరిశీలన సరిగాలేదని అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. అలాంటప్పుడు కోర్టు మరొక నిపుణుల కమిటీకి సిఫార్సు చేసే అవకాశం లేకపోలేదు. దీంతో మరింత పారదర్శకత, స్పష్టత రావచ్చు కదా. గతంలో పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు విషయంలో కోర్టు ఇలా చేసిన సందర్భాలున్నాయి. అయినా గ్రూపు –1 పై ఇప్పటికి చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పరిష్కరించకుండా టీజీపీఎస్సీ మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తే ఎంతోమంది ఆశావహులు అర్హత కోల్పోవచ్చు. మరోవైపు ఈ కేసు రేపు ఉన్నత న్యాయస్థానంలో నిలుస్తుందా లేదా అనేది

# విద్యార్థులు ఏటిసి కోర్సులను వినియోగించుకోవాలి

**పెద్దపల్లి, రామగుండం ఐటిఐ లలో ఏటిసి కేంద్రాల ఏర్పాటు.**

**ఒక్కో ఏటిసి కేంద్రంలో 6 కోర్సులలో 172 సీట్లు.**

**ఏటీసీ కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 గడువు.**

**అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల పై పత్రిక సమావేశం.**

**కోర్సులపై విస్తృత ప్రచారం కల్పించాలి,**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**





**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, అక్టోబర్-18:** జిల్లాలో ఐటిఐ కేంద్రాల లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల పై పత్రిక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హైదరాబాదులో ఒకేసారి 65 ఏటిసి కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. మొదటి దశలో 25 ఏటీసీ కేంద్రాలలో ప్రభుత్వం అడ్మిషన్స్ ప్రారంభిస్తుందని, దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు వచ్చాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఐటిఐ రామగుండం, ఐటిఐ పెద్దపల్లిలో 2 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న 2 ఏ.టి.సి కేంద్రాలు మొదటి దశలో ఎంపిక కావడం జరిగిందని , ఒక్కో చోట 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ఏ.టి.సి లలో అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30, 2024 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించినవారు ఏ.టి.సీ కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని అన్నారు. ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చుయల్ వెరిఫైర్(మెకానికల్), అడ్వాన్స్డ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టిన్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. ఐటిఐ పెద్దపల్లిలోని ఏటిసి కేంద్రంలో 172 సీట్లకు 110 పైగా సీట్లు ఇప్పటి వరకు భర్తీ జరిగాయని, రామగుండం ఏటీసీ కేంద్రంలో 35 సీట్లు మాత్రమే నిండాయని, జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం iti.telangana.gov.in ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, టిసి, ఆధార్ కార్డ్) పెద్దపల్లి ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రంలో ప్రవేశాలకు కనీస వయసు 14 సంవత్సరాలు మాత్రమేనని అన్నారు.ఏ.టి.సి కేంద్రం భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కోర్సులకు సంబంధించి అవసరమైన పరికరాల సైతం జిల్లాకు చేరుకున్నాయని అన్నారు. సెలవు దినాలలో కూడా అడ్మిషన్స్ స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి, పెద్దపల్లి, రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్స్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలి సిఎం కెసిఆర్ పాలనలో నిండుకుండ లాగా గోదావరి నది

**= ఎల్లంపల్లి నుండి నీటిని వదిలి జనగామ రైతులకు సాగునీరు ఇవ్వాలి**

**= జనగామ రైతుల సమస్యల పరిష్కారం కోసం వంటావార్పు కార్యక్రమం**

**=రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తొలి సిఎం కెసిఆర్ పాలనలో నిండుకుండ లాగా మారినా గోదావరి నది నేడు ఎడరిని తలపిస్తుంది. గోదారి పరివాహక ప్రాంత గ్రామాల రైతులు సాగునీరు అందక నానా కష్టాలు పడుతున్నారని ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నీటిని వదిలి జనగామ రైతులకు సాగునీరు ఇవ్వాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు అన్నారు. శుక్రవారం జనగామ గ్రామంలో రైతులతో ఆయన సమావేశం ఆయ్యారు. అనంతరం మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు మొదలైనవన్నారు. గోదావరినదిలో నీరు లేక ఇసుక తేలిందని గోదావరి పరివాహక ప్రాంతమైన జనగామ రైతులు తమ పంట పొలాలకు నీటికోసం గోదావరి నదిలో దాదాపు 600 మీటర్ల మేర బోర్లు వేస్తే గాని నీరు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఎల్లంపల్లి నుండి నీటిని వదిలి అన్నారం సుందిళ్ళ గెట్లు మాసివెయాలన్నారు. జనగామ గ్రామ రైతుల సమస్యల పరిష్కారం కోసం శనివారం నాడు గ్రామంలో రైతులతో కలిసి వంటావార్పు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారు హాజరవుతారని, జనగామ రైతులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గ్రంథాలయ చైర్మన్ నియామకం

**చైర్మన్ గా అంతటి అన్నయ్య గౌడ్.**

**తన నియామకానికి సహకరించి న మంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.**

**గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా... అన్నయ్య గౌడ్.**

**హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.**



**అగ్నిధారన్యూస్, సుల్తానాబాద్:**సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్ ను పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఈనెల తొమ్మిదో తేదీన నియమించినట్లు ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రంథాలయ చైర్మన్ గా తన నియామకానికి సహకరించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుంది



**దేవరకద్ర శాసనసభ్యులుజి మధుసూదన్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** మదనపూర్ మండలంలోని నర్సింగ్గాపురం గ్రామంలో కూలీ పని చేస్తూ మరణించిన ఉపాధి హామీ కూలీ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రెండు లక్షల ఆర్థిక సాయంఇటీవల నర్సింగపూర్ గ్రామానికి చెందిన కావలి చెన్నన్న గత జూన్ నెల ఆరవ తేదీన ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తూ గుండెపోటుతో మరణించడం జరిగింది ప్రభుత్వం తరఫున రెండు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రొసీడింగ్స్ ను వారి కుమారుడు కావలి మొగిలన్న కు సరళాసాగర్ దగ్గర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మదనాపురం మార్కెట్ యార్డు చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ తో కలిసి అందచేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగన్న మదనాపురం మండల ఎంపీడీఓ ప్రసన్న కుమారి ఏ పి ఓ బాలయ్య టి ఏ జ్యోతి నర్సింగాపురం మాజీ సర్పంచ్ హనుమాన్ రావు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండన్న ఉపాధి హామీ మేటీ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పాట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.





**అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా జిల్లా :**ప్రభుత్వ ఐ.టి. ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డైమండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు పదవ తరగతి పాసైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గాను శుక్రవారం రాష్ట్ర లేబర్ అండ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి నూతనంగా (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో 1. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (40 సీట్లు), 2. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్(24 సీట్లు), 3. బేసిక్ డిజైనర్ మరియు వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (24 సీట్లు) 4. ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ (20 సీట్లు) 5. అడ్వాన్స్డ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ (24 సీట్లు) 6. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్(40 సీట్లు) ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని, కోర్సును బట్టి ఒకటి లేదా రెండు సంవత్సరాల కోర్సులు ఉన్నట్లు తెలిపారు. కోర్సు పూర్తి అయిన వెంటనే ఉపాధి, ఉద్యోగ కల్పన కు ఈ ఆధునిక కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని అక్టోబర్ 30 లోగా భర్తీ చేయాలని గడువు పొడిగించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ప్రస్తుతం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనం నిర్మాణం పూర్తి కానందున ప్రస్తుతానికి ఉన్న ఐ.టి.ఐ కళాశాలలో ఈ కొత్త కోర్సులను చదివించడం జరుగుతుందన్నారు. భవనం నిర్మాణం పూర్తి అయ్యాక అడ్వాన్స్ ట్రెయింగ్ సెంటర్ కు మార్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త కోర్సుల పై విద్యార్థులకు విస్తృత అవగాహన, ప్రచారం కల్పించి వచ్చిన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు, ట్రైనింగ్ ఆఫీసర్ మొహమ్మద్ ఏహెతేస్మూల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి టిఎఫ్ సంఘ సభ్యత్వ సేకరణ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ జోన్ టీ.పి.టీ.ఎఫ్ ఆధ్వర్యంలో ఏస్. జనార్ధనరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు , జీవనరావు, అమర్నాథ్, నాగేశ్వర్ రావు రాష్ట్ర కౌన్సిలర్స్ , జిల్లా కార్యదర్శి రాంతీర్థ్ నర్సింలు, రాయికోడే మండల అధ్యక్షులు జి చంద్రశేఖర్, ప్ర.కా. బి. నర్సింలు జిల్లా కౌన్సిలర్ జి. రవి నూతనంగా రాయికోడ్ మండలము సింగీతం హైస్కూల్ కు విచ్చేసిన సంఘా బాధ్యులు వి. గోపాల్ నూతన ఉపాధ్యాయుల చే 2024 సంవత్సర టీ.పి.టీ.ఎఫ్. సభ్యత్వము చేయించారు.

# డ్రై డే పర్యవేక్షించిన మండల ప్రత్యేక అధికారి



**అగ్నిధారాన్యూస్"( సంగారెడ్డి )"** జహీరాబాద్ మండల్ పరిధిలోని సత్వార్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమానికి ప్రత్యేక అధికారి బిక్షపతి ఎంపీడీవో మహేందర్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. మాట్లాడుతూ చుట్టూ పక్కల పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంగన్న , ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు అంగన్వాడి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు గ్రామ కమిటీలు పేదలకు వరం

**సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇల్లు గ్రామ కమిటీలు నిరుపేదలకు వరమని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య అన్నారు అయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో పది రోజులలో అమలు కానుందని తెలియజేశారు. గత పాలకులు ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మోసం చేశారని బిఆర్ఎస్ పార్టీ మోసాలకు రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెద్దపీట వేసి అధికారం ఇచ్చారన్నారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ పాలన సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని అయన అన్నారు సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు బాటలో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మొదటి విడతలోని నిరుపేదలకు అందించాలని కోరినట్లు అయన తెలిపారు.

# మహిళల భద్రతకు "భరోసా" కల్పిస్తున్నాం



**జిల్లాఎస్పీ రావుల గిరిధర్**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి జిల్లాలో అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ, సైకాలజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో నడుపుతున్న భరోసా కేంద్రము బాధితులు ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.ఫోక్సో మరియు అత్యాచార కేసుల్లో ఉన్న ఎంతోమంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలుస్తుంది అని అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి వారి సాంఘిక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను భరోసా బాధిత సహాయ నిధి కింద 5 నుంచి పదివేల రూపాయల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ఒక గ్రామానికి చెందిన బాధితురాలికి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బాధితుల తక్షణ సహాయం నిధి కింద పీజీ కాలేజీ హాస్టల్ ఫీజు కట్టడానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఇవ్వడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతగా తమ కాళ్లపై తాము ఆర్థికంగా ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో భాగం కావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# జీవో 29ని రద్దు చేయాలి



### తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** గ్రూప్-1 మెయిన్ అభ్యర్థులకు తీరని అన్యాయం చేసే జీవో నంబర్ 29ని తక్షణమే రద్దు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్-1 ఓపెన్ క్యాటగిరీ పోస్టులకు 1:50 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల జాబితాలో ఎంత మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగుల వర్గాలకు చెందిన వారు ఉన్నారో ప్రభుత్వం బయటపెట్టాలని అన్నారు. జీవో నంబర్ 46 అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

లేదంటే ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జరిమాన జైలు శిక్ష

### ఎస్ఐ మాధవరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి న్యాయస్థానం రెండు రోజులు జైలు శిక్ష విధించింది పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ అష్రఫ్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు పట్టు బడ్డారు. పోలీసులు అతని శుక్రవారం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి అతనికి రెండు రోజులు జైలు శిక్ష 500 జరిమాన విధించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న తలసాని కృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో మార్చా ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకుడు బిజినపల్లి బాల్ రాజ్, కుమారునీ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బాల్ రాజ్ కుమార్ నీ ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష మల్లేష్,మాజీ వార్డ్ సభ్యులు డొక్కా లింగం,క%శీ%కల శ్రీశైలం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిజాం సర్కార్, వట్టేపు కిషోర్,తాంద్ర తిరుపతి,తది తరులు పాల్గొన్నారు.

# గోలి శ్రీనివాస్ రెడ్డి కి పెళ్లి రోజు శుభాకాంక్షలు



### బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కార్మిక నాయకులు సూర్య ప్రకాష్ రావు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో శుభకార్యానికి విచ్చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించిన సూర్య లత స్పిన్నింగ్ మిల్ కార్మిక నాయకుడు సూర్య ప్రకాష్ రావు. ఈసందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, జంగిలి ఆనంద్, యువ నాయకులు కూన స్కైలాబ్, గోకుమల్ల రాజు, డొక్కా లింగం, చంద్రశేఖర్ రెడ్డి, సతీష్, రమేష్, కిషోర్ ,చిన్న ప్రదీప్, నరేష్, మార్చాల పాలబూత్ కమిటీ చైర్మన్ క%శీ%కల శ్రీశైలం, జి ఎస్ ఆర్ అభిమానులు పాల్గొని ఘనంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తు శాలువాలతో సన్మానించారు .

# అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్ పై చర్యలు తీసుకోవాలి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోనీ కల్వకుర్తి కుర్మిద్ద రోడ్డు సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనికి బాగాన సర్వేనెంబర్ 746 ఈ /1 సర్వే నెంబర్ల లో అక్రమ వెంచర్ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ నాయకుడు, అధికారుల అండదండలతో వెంచర్ చేసిన నాయకుడు గతంలో పలుమార్లు కల్వకుర్తి మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అని ఫిర్యాదు చేసిన ప్రతిసారి746 ఈ /1 సర్వే %జూ%నెంబర్ లో రాళ్లు తొలగించి మళ్లీ యధావిధిగా అధికార పార్టీ నాయకుల కనుసైగలతో వెంచర్ లో రాళ్లు పాతుతున్నారు అన్నారు. ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిదంగా ప్లాట్లు ఉన్న పేద ప్రజలకు న్యాయం చేయాలని కల్వకుర్తి మున్సిపాలిటీ కమిషనర్ నీ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు సైదులు యాదవ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు,పరుష పాకుల శేఖర్, సుభాన్, ఖాదర్, జగన్, పాల్గొన్నారు.



# స్వచ్ఛ భారత్ లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

### మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణలో స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల శాఖ ( మై భారత్ ) ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పై అవగాహన సదస్సు కార్యక్రమం స్థానిక కల్వకుర్తి సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొని మాట్లాడుతూ, ప్రతి ఒక్కరం పరిసరాలు శుభ్రం చేసుకోవాలని ,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన పెంచుకోవాలి అని ముఖ్యంగా కల్వకుర్తి పట్టణం స్వచ్ఛ్ భారత్ లో పరిశుభ్రత లో కేంద్ర రాష్ట్ర పురస్కారాలు అందుకొని స్వచ్ఛత లో ప్రజలను అవగాహన పరుస్తున్నాము అని తెలిపారు.సేవ బృందం ఆధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని యువత ప్రతి అదివారం స్వచ్ఛ్ భారత్ లో పాల్గొనాలి అని కోరారు . అనంతరం విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్ కిట్స్ (డైరీ,టోపీలు,పెన్నుల) పంపిణీ చేశారు. కార్యక్రమంలో, ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు ,పాఠశాల ప్రధానాచార్యులు రాజు , సేవా బృందం సభ్యులు హర్షిత్ ,చింటూ తదితరులు పాల్గొన్నారు.




# పలుభివృద్ధి పనులకు నిధులు మంజూరు

### మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**అగ్నిధార న్యూస్ కామన్పూర్ :** మండలం లోని పలు అభివృద్ధి పనుల కు పంచాయితీ రాజ్ రూరల్ డెవలప్ మెంట్ నిధుల కింద నిధుల మంజూరు పట్ల హార్షం వ్యక్తం చేస్తూ నిధులు మంజూరు చేయించిన ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబుకు PACS చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు,కాంగ్రెస్ నాయకులు కోలేటి మారుతి, వైనాలా రాజు సయ్యద్ అన్వర్,లు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలకేంద్రం నుండి పెంచుకల్ పేట డబుల్ రోడ్డు ఏర్పాటు కోసం 4కోట్లు, రాజాపూర్ మంగపేట బ్రిడ్జి నిర్మాణం కోసం 3కోట్లునిదులు మంజూరయ్యాయని వారు శుక్రవారం ఒకప్రకటన లో తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రాజాపూర్ మంగపేట బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం పట్ల కిష్టం పల్లె, రాజాపూర్ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మంథని అభివృద్ధి పదంలో దూసుకు పోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు విద్యుత్ కు అంతరాయం.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ రొంపిగుంట సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని సెక్షన్ ఇంచార్జి ఒక ప్రకటనలో తెలిపారు. కమాన్ పూర్ మరియు రొంపి కుంట సబ్ స్టేషన్లలో మర్మత్తుల దృశ్య ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుథ్ కు ఏర్పడుతుందని పేర్కొన్నారు. దీంతో మండల కేంద్రంతో పాటు జూలపల్లి పెం చికలపేట గుండారం రొంపికుంట నాగారం వీరా పల్లి గొల్లపల్లి సిద్దిపల్లె తదితర గ్రామాల్లో విద్యుత్ త్ ప్రసారం నిలిచిపోతుందని పేర్కొన్నారు. కావున వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# జ్యువెలరీ షోను ప్రారంభించిన ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




**అగ్నిధార న్యూస్ మంథని :** హైదరాబాదులోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ జ్యువెలరీ షోను శుక్రవారం ప్రారంభించిన ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. వారి వెంట రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొన్నారు.

# 6డివిజన్లో రోడ్డు పనులు ప్రారంభం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకుగోదావరి ఖని స్థానిక 6డివిజన్ సప్తగిరి కాలనీలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి దాదాపు 5 లక్షల రూపాయలతో రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందిరోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులుఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి కార్పొరేటర్ ఎండి ముస్తఫా బీసీ విభాగం అధ్యక్షులు రమేష్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూలకటకదారులు హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు..అనంతరం డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ఆదేశాలతోడివిజన్లో అస్తవ్యస్తమైన రోడ్డు ను మరమతులకు చేయడానికి వారి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద దాదాపుగా 5 లక్షల రూపాయలతో పనులను ప్రారంభించడం జరిగిందని,డివిజన్ ప్రజల పక్షాన,కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పక్షాన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారం చేపట్టిన 8నెలల్లోనే రామగుండం పూర్వవైభవం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అందులో భాగంగా రామగుండంలో సింగరేణి, జెన్కో సంస్థలు సంయుక్తంగా 800మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని, మేడిపల్లి ఓసీపీలో 500మెగావాట్ల జల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారని, తిలక్ నగర్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటరును ప్రారంభించిమొదటి బ్యాచ్ లో దాదాపుగా 150మందిని ట్రైనింగుకు పంపించారని, రామగుండం అభివృద్ధికై దాదాపుగా 400కోట్ల రూపాయలు తీసుకొచ్చిన దమ్మున్న నాయకుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని,ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని,అదేవిధంగా డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిజాయితీతో, చిత్తశుద్ధితో, నిస్వార్థంగా కృషి చేస్తున్నానని, అతి త్వరలో మరిన్ని అభివృద్ది పనులు ప్రారంభం అవుతాయని, తప్పకుండా డివిజన్ ప్రజల ఆకాంక్షకనుగుణంగా, సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 6వ డివిజన్ నాయకులు శీలం సదానందం, రమణ, రాజయ్య, గట్టయ్య, గుంపుల శ్రీధర్, సలిగంటి ఓదెలు, గోవర్ధన శాస్త్రి, మహిళ అధ్యక్షురాలు మాల్క అర్చన, ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు..

# భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి.





**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్.**

**పెద్దపల్లి, అక్టోబర్- 18** : సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి ఆర్జి 2, ఆర్జి 3, ఎన్టిపిసి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, సింగరేణి ఆర్జి 1, ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్జీ 3 పరిధిలో ఉన్న రామగిరి మండలం, బుధవారం పేట గ్రామంలో సేకరించాల్సిన 88 ఎకరాల 20 గుంటల భూమికి సంబంధించి రైతులకు పరిహారం విషయంలో ఏదైనా సమస్య, ఇబ్బంది ఉన్నా, సర్వే సమయంలో ఏదైనా రైతు వివరాలు, భూమిలో చెట్లు స్ట్రక్చర్ వివరాలు రానిపక్షంలో సంబంధిత దరఖాస్తులు సమర్పించడానికి అవకాశం ఉందని అన్నారు. పెద్దంపేట గ్రామంలో పెండింగ్ ఉన్న 1 ఎకరం 12 గుంటల భూమి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో కలెక్టరేట్ జీ విభాగం సూపరింటెండెంట్ సునీత, సింగరేణి ఆర్జి 3 జనరల్ మేనేజర్ నారాయణ, ఆర్జి 2 జనరల్ మేనేజర్ సునీత, రామగిరి తహసిల్దార్ రామ్ చరణ్, రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణకు పటిష్ట కార్యాచరణ అమలు

**ఐసిపిఎస్ పని తీరు పై అధికారులతో సమీక్ష.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**






**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, అక్టోబర్-18:** జిల్లాలో ఉన్న పిల్లల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమగ్ర పిల్లల సంరక్షణ పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాథ పిల్లలను పూర్తి స్థాయిలో గుర్తించాలని అన్నారు. దివ్యాంగులు, మానసిక వైకల్యం కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సదుఎయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న సిసిఐ హోమ్ లలో అనాథ పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాను 3 విభాగాలుగా విభజించాలని, పిల్లలకు ఎక్కడ ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్ తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువు మానేసిన పిల్లలను గుర్తించి మరోసారి వారికి చదువును దగ్గర చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి పాసైన పిల్లలకు అడ్వాన్సుడ్ ట్రైనింగ్ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించి వెంటనే ఉపాధి కల్పించే అవకాశం కూడా ఉందని, దీని పట్ల ఆసక్తి కనబరిచిన వారి వివరాలు సేకరించి సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, డిసిపిఓ కమలాకర్, జిల్లా కోఆర్డినేటర్ అరుణ, ఎఫ్.ఆర్.ఓ స్వర్ణలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో అందని పల్లె దవఖాన సేవలు





**- కొన్ని గ్రామాలలో మధ్యాహ్నానికే మూతపడుతున్న పల్లె దవఖానలు**

**- - కరువైన పై అధికారుల అధికారుల.**

**- - పలుమార్లు దృష్టికి వచ్చిన పట్టించుకోనిపై ఆఫీసర్లు**

**మహమ్మదాబాద్:** గ్రామాల్లో ప్రజలకు వైద్యసేవలందించేందుకు ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలు ఉన్నతాధికారుల పర్యవేక్షణ పట్టింపు కరువైంది. పల్లెదవాఖానాలో పనిచేసే డాక్టర్లు సమయపాలన లేకుండా ఇలావచ్చి అలా వెళుతుండడంతో పల్లెల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో పల్లె దవఖానలు సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం గాధిర్యాల్ గ్రామంలో పల్లె దవఖాన రెండున్నరకే మూసివేశారు. వెంకట్ రెడ్డిపల్లి పల్లె దవఖాన మూడున్నరకే మూసివేశారు. తరచుగా ఇలాగే జరుగుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. కొన్నిసార్లు కిందిస్థాయి.సిబ్బంది అప్పజెప్పి డాక్టర్లు మధ్యాహ్నామే వెళుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. వైద్యంకోసం వెళ్లిన గ్రామస్తులు డాక్టరు లేకపోవడంతోవెనుదిరుగుతున్నారు. సిబ్బందిని అడిగితే సమావేశానికి వెళ్లారని, గ్రామాల్లో పర్యవేక్షణకు వెళ్లారని పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు."ఈ విషయమై మహమ్మదాబాద్ మెడికల్ ఆఫీసర్ డా. రహమత్ను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా. ఫోను తీయలేదు. ఇలా పల్లె దవఖానలో పనిచేసే డాక్టర్లు ఉదయం వేళలో లేటు వచ్చిన మధ్యాహ్నం తొందరగా వెళ్లిన ఘటనలను మెడికల్ ఆఫీసర్ దృష్టికి ఎన్నోసార్లుతీసుకెళ్లిన వాళ్లకు గ్రామాలలో విసిట్లు ఉంటాయి మీటింగులు ఉంటాయి అని వారిని వెనుకేసుకొచ్చి పొంతనలేని సమాధానాలు చెప్పడంగమనార్హం ఇప్పటికైనా పల్లె దవఖానలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆపనులు చేయలేమంటూ కలెక్టర్ కు వినతి



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న మండల అగ్రికల్చర్ అధికారులు, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారులు శుక్రవారం రోజు, పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ బాట పట్టారు, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే ను సమర్థవంతంగా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి డిజిటల్ క్రాప్ సర్వే కొరకు అవసరమైన మ్యాన్ పవర్ ను ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, మధ్య ప్రదేశ్, ఒడిష, రాష్ట్రాలలో తాత్కాలిక సిబ్బంది, ఏజెన్సీల ద్వారా సర్వే చేపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అందుకు భిన్నంగా, వ్యవసాయ శాఖలో పనిచేసే మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణం అధికారుల ద్వారా సర్వేలుచేయాలని ఉన్నత అధికారులు హుకుం జారీ చేయడంతో, జిల్లాలోని ఆయా మండలాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే వీరంతా, మాతృశాఖలోనే పని భారంతో, సతమతమవుతుంటే, డిజిటల్ క్రాప్ట్ సర్వే పేరుతో సాధ్యం గాని పనిని చేయమంటున్నారని పెద్దపల్లి తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొంకూరి శంకర్ ని ఆశ్రయించారు తమ ఆవేదన చెప్పుకున్నారు. అసాధ్యమైన పనులను మాకు అంటగట్టి ఇబ్బందుల పాలు చేస్తున్నారని, గోడు వెల్లబోసుకున్నారు. టీఎన్జీవో రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఆయన వ్యవసాయశాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి ఎన్జీవో ప్రెసిడెంట్ బొంకురి శంకర్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ అధికారుల విస్తీర్ణ అధికారుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు టీఎన్జీవో సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయ మండలాల వ్యవసాయ అధికారులు, ప్రకాష్, సతీష్, నాగార్జున, ప్రమోద్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రాజు మహేందర్ విజయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత పరీక్షలు పక్కాగా ఉండాలి





**మిషన్ భగీరథ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, అక్టోబర్-18:** ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లిలోని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ డివిజన్ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ సబ్ డివిజన్ కార్యాలయాలను సైతం కలెక్టర్ తనిఖీ చేశారు. మిషన్ భగీరథ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.త్రాగునీటి నాణ్యతను పరీక్షించే జిల్లా లాబరేటరీ పరిశీలించి నీటి నాణ్యత పరీక్షల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాణ్యత పరీక్షలు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి అంశంలో ఎటువంటి అలసత్వం వహించకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కవల పిల్లలను కాపాడిన రక్తదాత

**అరుదైన ఓ నెగటివ్ రక్తాన్ని 64 సార్లు దానం చేసిన బేతి మహేందర్ రెడ్డి.**

**రక్తదానం ఒక ప్రాణాన్నే కాదు కుటుంబాన్ని రక్షిస్తుంది.**


**రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి.**

**బీజేపీ నేత, రక్తదాత బేతి మహేందర్ రెడ్డి పిలుపు.**




**అగ్నిధారన్యూస్ కరీంనగర్:** ప్రమాదకర పరిస్థితుల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" గ్రూప్ రక్తాన్ని గత 30 ఏళ్లుగా దానం చేస్తున్నానని, ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 64 సార్లు రక్తదానం చేయడం జరిగిందని బీజేపీ నేత, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన అనుమల్ల రాజేందర్ దంపతులకు 12 రోజుల క్రితం ఇద్దరు కవల పిల్లలు జన్మించగా వారిద్దరు తీవ్ర రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టడుతూ నగరంలోని స్టార్ పిల్లల దవాఖానలో చికిత్స పొందుతుండగా "ఓ నెగటివ్" రక్తం అత్యవసరం కాగా బీజేపీ అనుబంధ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ ను సంప్రదించగా దూలం కళ్యాణ్ బేతి మహేందర్ రెడ్డికి తెలుపగా మహేందర్ రెడ్డి వెంటనే వెళ్లి "ఓ నెగటివ్" రక్తాన్ని ఆ 12 రోజుల కవల పిల్లలకు దానం చేసి వారి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదానం ద్వారా మహేందర్ రెడ్డి నేటివరకు 64 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలనే కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని రక్షించినవారమవుతామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని కరీంనగర్ బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులతో పాటు 40 డివిజన్ ప్రముఖులు, బీజేపీ పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు బేతి మహేందర్ రెడ్డిని అభినందించారు.





## రివాల్వర్ రీటా మిషన్ ఏంటో మరి

**టీజర్‌తో క్యూరియాసిటీ పెంచుతోన్న కీర్తిసురేశ్!**

మహానటి సినిమాతో నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీగా నిలిచింది కీర్తి సురేశ్ ఓ వైపు గ్లామరస్ పాత్రలతో పాటు పర్ ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ చేస్తూ ఎంటర్‌టైన్ చేస్తున్న ఈ భామ తాజాగా రివాల్వర్ రీటాగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రానికి జేకే చంద్రు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. మేకర్స్ లాంచ్ చేసిన టీజర్.. రివాల్వర్ రీటాగా కీర్తి మార్క్ హ్యూమర్ టచ్‌తో యాక్షన్ పార్టుతో స్టన్నింగ్‌గా సాగుతుంది. టీజర్‌లో కీర్తి సురేశ్ మార్కెట్‌లో కూరగాయలు కొంటుండగా.. పాత అంబాసిడర్ కారులో ఉన్న దొంగలునుంచి ఆమెను చూస్తారు. కారులో కీర్తిసురేశ్ దగ్గరకు వచ్చి హ్యాండ్ బ్యాగ్‌ను లాక్కెళ్తారు. ఇంతకీ బ్యాగ్‌లో ఏముందోనని ఓపెన్ చేసి చూడగా.. రక్తపు మరకలతో ఉన్న కత్తితోపాటు కొంత నగదును కనిపిస్తుంది. ఇంతలోనే దొంగలున్న గోదాంకు కీర్తిసురేశ్ కూరగాయల బ్యాగ్‌తో వస్తుంది. ఇంతకీ మీరు రా ఏజెంటా అని కీర్తిసురేశ్‌ను దొంగలు అడిగితే.. కాదు అని చెప్తుంది. మధ్యలో కీర్తిసురేశ్ స్టైలిష్ యాక్షన్ పార్ట్ సీక్వెన్స్ ఉంటుంది. ఇంతలోనే రాధికా శరత్కుమార్ (తల్లి) కీర్తిసురేశ్‌కు ఫోన్ చేసి కూరగాయలతో త్వరగా రమ్మని చెప్తుంది. ఇంతకీ కీర్తిసురేశ్ రివాల్వర్ రీటాగా మారడానికి కారణమేమై ఉంటుంది.. రివాల్వర్ రీటా ఏదైనా మిషన్‌లో పాల్గొంటుందా.. ? అనేది సస్పెన్స్ లో పెడుతూ కట్ చేసిన టీజర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది.

## 15 ఎకరాల్లో భారీ సెట్



హీరో శర్వానంద్ ఇటీవలే తన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'శర్వా38'ని అనౌన్స్ చేశారు. సంపత్ నంది దర్శకత్వంలో ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ ప్రొడక్షన్ నెం. 15గా నిర్మించనున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు లోని రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామాతో ఈ సినిమాని రూపొందిస్తున్నారు. బుధవారం చిత్ర బృందం భూమి పూజతో సెట్ వర్క్‌ను ప్రారంభించింది. ఉత్తర తెలంగాణ స్వరూపాన్ని, ఆ ప్రపంచాన్ని, కల్చర్‌ని రీక్రియేట్ చేసే మ్యాసీవ్ సెట్‌ని హైదరాబాద్ సమీపంలోని 15 ఎకరాల విస్తీర్ణంలో హై బడ్జెట్‌తో ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించారు. ఈ సెట్‌లో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. అలాగే మునుపెన్నడూ చూడని పాత్రలో శర్వానంద్ కనిపించ నున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. శర్వానంద్, సంపత్‌నంది వంటి డిఫరెంట్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఇది 1960 బ్యాక్‌డ్రాప్ కావడంతో మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా నిర్మాత కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఓ సరికొత్త నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ మంచి అనుభూతిని అందిస్తుందనే నమ్మకాన్ని చిత్ర బృందం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి డీవోపీ: సౌందర్ రాజన్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె.

## రాకింగ్ రాకేష్ 'కేసీఆర్' ట్రైలర్ అప్‌డేట్

జబర్దస్థ్ ఫేమ్, నటుడు రాకింగ్ రాకేశ్ కథానాయకుడిగా నటిస్తూ.. నిర్మిస్తున్న తాజా చిత్రం 'కేసీఆర్' (కేశవ చంద్ర రమావత్). ఈ సినిమాకు 'గరుడ వేగ' అంజి దర్శకత్వం వహిస్తుండగా.. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి 'తెలంగాణ తేజం' అంటూ సాగే పాటను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇప్పుడు మూవీ నుంచి తాజాగా ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్‌ను రేపు ఉదయం 10.30 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు లిరిక్స్ గోరేటి వెంకన్నతో పాటు కాసర్ల శ్యామ్ అందిస్తున్నారు.



## యాక్షన్ అవతార్‌లో సమంత

బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్, సమంత కాంబినేషన్‌లో వస్తోన్న వెబ్ ప్రాజెక్ట్ సిటడెల్ సిటడెల్ ఇండియన్ వెర్షన్‌గా వస్తున్న ఈ వెబ్ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ట్రైలర్ ఇంప్రెసివ్‌గా సాగుతూ క్యూరియాసిటీ పెంచేస్తుంది. సిటడెల్ నవంబర్ 7న పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రీమియర్ కానుంది. తాజాగా సిటడెల్ వర్కింగ్ స్టిల్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. సామ్ మరోసారి ఇంటెన్స్ అవతార్‌లో అలరించబోతున్నట్టు స్టిల్స్ హింట్ ఇచ్చేస్తున్నాయి. స్టంట్‌మ్యాన్ బన్నీ, హనీ చుట్టూ తిరిగే కథాంశంతో ఫన్నీ, ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లు, అద్భుతమైన విజువల్స్‌తో వెబ్ ప్రాజెక్ట్ ఉండబోతున్నట్టు ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. రాజ్-డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్టులో కేకే మీనన్, సిమ్రన్, సోహం మజుందార్, శివంకిత్ పరిహార్, కశ్వీ మజుందార్, సాఖిబ్ సలీం, సికిందర్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సిటడెల్‌ను రాజ్%డ% డీకే %ణ2= ఖీఅశ్రీఎం% బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు రాజ్%డ%డీకే, సీతా మీనన్ కథనందించారు.



## శరీరం చెప్పిన మాట వినండి?

సినీ సెలబ్రిటీలకు సోషల్ మీడియాలో ఏ రేంజ్‌లో క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మరీ ముఖ్యంగా హీరోయిన్ల గురించి అయితే తెలుసుకునేందుకు అభిమానులు అందరూ కూడా ఎంతగానో ఆసక్తిని కనపరుస్తూ ఉంటారు. హీరోయిన్లు కూడా అభిమానులకు దగ్గరగా ఉంటూ ఎప్పుడు తమ అప్డేట్లను చెబుతూ ఉంటారు. కొంతమంది హాట్ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఫ్యాన్స్ అందరికీ కిక్కెక్కిస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. అందుకే అటు సోషల్ మీడియాలో హీరోయిన్లకు మిలియన్ల మంది ఫాలోవర్లు ఉండడం కూడా చూస్తూ ఉంటాం. అందుకే ఇక ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా ఎదిగిన వారి గురించి ఏదైనా మ్యాటర్ ఇంటర్నెట్ లోకి వచ్చిందంటే చాలు అది కాస్త వైరల్ గా మారిపోతూ ఉంటుంది. ఆ విషయం గురించి తెలుసుకునేందుకు అందరూ ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు అని చెప్పాలి. అయితే ఇటీవల స్టార్ హీరోయిన్రకుల్ ప్రీత్ సింగ్ గురించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ ఇంటర్నెట్లో చక్కర్లు కొడుతుంది. ఇటీవలే రకుల్ జిమ్ లో వర్కౌట్ లు చేస్తున్న సమయంలో గాయపడింది అన్న విషయం తెలిసిందే. ఏకంగా 80 కేజీల బరువు ఎత్తుతున్న సమయంలో ఆమె వెన్నుముకకు గాయమైంది. అయితే గాయమైన వెంటనే హాస్పిటల్కు వెళ్లకుండా నొప్పిని లెక్క చేయకుండా షూటింగ్స్ లో పాల్గొంటూ వచ్చింది రకుల్ ప్రీత్ సింగ్. దీంతో ఇక గాయం తీవ్రతరం కావడంతో చివరికి ఆసుపత్రి పాలు అయింది ఫలితంగా ఆరు రోజులుగా ఆమె మంచానికే పరిమితమైంది. అయితే ఇక ఇదే విషయం గురించి ఇటీవలే మాట్లాడిన రకుల్ ఆసక్తికర విషయం చెప్పుకొచ్చింది. నా శరీరం చెప్పిన మాట వినకుండా నేను బరువులు ఎత్తి స్టుపిడ్ పనిచేశాను. చివరికి ఇలా మంచాన పడ్డాను. కానీ మీరు మాత్రం మీ శరీరం చెప్పిన మాట వినండి. శరీరం చెబితే దాన్ని అస్సలు అశ్రద్ధ చేయవద్దు అంటూ రకుల్ అభిమానులకు ఒక సూచన చేసింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com